సూర్య
SURYA
www.Surya.news
సంపుటి : 18 | సంచిక : 25 | విజయవాడ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | పేజీలు : 8 | వెల : రూ.5/-

## అధిక ఉష్ణోగ్రతలు..
### 7 జిల్లాలకు రెడ్ అలర్ట్



సూర్య ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటింది. దీంతో రాష్ట్రంలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

- మిగతా 2లో..

## బీజాపూర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి



సూర్య ప్రతినిధి, బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్) : ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని కరేగుట్ట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మృతి చెందారని పోలీసు అధికారులు గురువారం తెలిపారు.

2లో..




## బీహార్‌లో 13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ

సూర్య ప్రతినిధి, పాట్నా : బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్‌డిఎ మిత్రపక్ష పార్టీ అయిన జెడియు అధికారంలో ఉన్న బీహార్‌పై మోడీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది.

2 పేజీలో..

## ట్రంప్ టారిఫ్‌లపై యుఎస్ కోర్టుకు 12 రాష్ట్రాలు



సూర్య ప్రతినిధి, వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధించిన టారిఫ్‌లను రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌లను నిలిపివేయాలని కోరుతూ 12కి పైగా రాష్ట్రాలు న్యూయార్క్‌లోని యుఎస్‌కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌ను ఆశ్రయించాయి. టారిఫ్‌లు చట్టవిరుద్ధమని, అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళం సృష్టించాయని మండిపడ్డాయి.

2 పేజీలో..



## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్
### - జవాన్ మృతి

సూర్య ప్రతినిధి, జమ్మూ :

జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఒక ఆర్మీ జవాను మృతి చెందినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఉధంపూర్ జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ తరువాత ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదుల ఉనికిపై సమాచారం ఆధారంగా ప్రారంభించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో దూదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కాల్పులు జరిగాయని వారు తెలిపారు.



# అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు

- వారిటపట్ల కనికిరం చూపడంలో అర్థం లేదు
- మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు

సూర్య ప్రతినిధి, నెల్లూరు : ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి సిం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం,మానవ్తంవ లేదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు.

2 లో




## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విచారణ చేపట్టాలి

సూర్య ప్రతినిధి, న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యం, భద్రతాలోపంపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేసున్త బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.

2 పేజీలో..

## అందరికీ ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఆన్ లైన్ ఉచిత డీస్సీ కోచింగ్ ప్రారంభించిన మంత్రి
- ఆచార్య యాప్ తో అభ్యర్థులకు కోచింగ్
- 24 గంటలూ యాప్ ఓపెన్ చేయొచ్చు
- యాప్ లో మెటీరియల్లు, నిష్ణాతుల బోధనలు, పాత డీఎస్సీ క్వశ్చన్ పేపర్లు లభ్యం : మంత్రి సవిత

సూర్య ప్రతినిధి, అమరావతి : బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ అందివ్వను న్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ రూపొందించామని,

2 పేజీలో..

## జూన్ 1న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తుది పరీక్ష



సూర్య ప్రతినిధి, అమరావతి : పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శు భవార్త చెప్పింది. జూన్ 1న తుది రాతపరీక్ష నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది.

2 పేజీలో..



## పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన ప్రకాష్‌రాజ్

సూర్య ప్రతినిధి, న్యూఢిల్లీ : పహల్గాం దాడిని ఖండిస్తున్నామని, రక్తం మరిగిపోతుందని సినీనటుడు ప్రకాష్ రాజ్ పేర్కొన్నారు. ఈ ఘటనతో ప్రతి కాశ్మీరీ గుండె ముక్కలైందని, మాటలు రావడం లేదన్నారు. కాశ్మీరీలు మౌనం వీడాల్సిన సమయ మిదని, ఈ క్రూరమైన చర్యను ఖండిం చాల్సిందేనని ఎక్స్‌లో గురువారం పేర్కొన్నారు.

2 పేజీలో..



## గోరంట్ల మాధవ్‌కు 14 రోజుల రిమాండ్

సూర్య ప్రతినిధి, గుంటూరు : చేబ్రోలు కిరణ్‌పై దాడి కేసులో అరెస్టయిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనతో సహా ఈ కేసులో నిందితులుగా ఉన్న మొత్తం ఆరుగురికి రిమాండ్ విధించింది. ఇటీవల న్యాయస్థానం విధించిన రెండు రోజుల కస్టడీ ముగియడంతో జీజీహెచ్‌లో వైద్యపరీక్షలు చేయించిన అనంతరం ఆయన్ని గురువారం కోర్టులో హాజరుపరిచారు. తాజాగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

## అప్పనంగా విశాఖలో భూముల పందేరం



- అవినీతి మితిమీరిపోయింది
- డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు
- బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు
- ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు

2 లో



సూర్య ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది.

## సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ..!



### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

సూర్య ప్రతినిధి, అమరావతి : సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏపీ మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సెటైర్లు వేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. అప్పు.. సంపద పరిస్థితి ఏంటి..? అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేంద్రంలో మద్దతు ఉంది అని చెప్పుకుంటున్నారు.

2 పేజీలో..

## గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం



### ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్

- ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

సూర్య ప్రతినిధి, హైదరాబాద్, తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

2 లో..

# సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ..!

బుగ్గన ఫైర్

కానీ, ఎటువంటి మార్పు లేదు అని ఆయన దుయ్యబట్టారు.

అప్పు అంత ఉంది..
ఇంత ఉందని ఎవరు నోటికి ఏదోస్తే అది చెప్తున్నారు.. మట్కా లెక్కల మాదిరి అప్పు లెక్కలు మాట్లాడుతున్నారు అని ప్రజలు అంటున్నారన్నారని బుగ్గన అన్నారు. సంపదను సృష్టిస్తామని చెబుతుంటే అనుభవం గల నేతలని ప్రజలు వారిని నమ్మారు అని ఆయన పేర్కొన్నారు. ఇక, వైసీపీ దిగిపోయే నాటికి 81400 కోట్ల పన్ను ఆదాయం ఉంటే.. మా కంటే తక్కువగా మీ ఆదాయం ఉంది అని బుగ్గన అన్నారు. మా కంటే 7.5 శాతం తక్కువగా కూటమి ప్రభుత్వం సంపద సృష్టి ఉంది..
సంపద సృష్టి తక్కువ..
అప్పులు ఎక్కువ చేసింది కూటమి ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు..
సామాన్య మానవుడి కోసం మేం పరిపాలన చేశాం..
వైసీపీ అప్పు చేసింది అంటారు.. మా కంటే అప్పు ఎక్కువగా చేసి ఎవరికి పెడుతున్నారు..? అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. జగనన్న ఉన్నపుడు ఉన్న పథకాలు రావడం లేదు అని విమర్శించారు. మీరు అధికారంలో ఉన్నా పథకాలు రాలే..? కానీ, సంపద అంతా ఎక్కడికి పోతుంది అంటూ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు ఏపీ మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.



# అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు

**మొదటి పేజీ తరువాయి**

ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారయాత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

# అందరికీ ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్

**మొదటి పేజీ తరువాయి**

ఈ యాప్ ద్వారా 24 గంటల పాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆన్ లైన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ ను మంత్రి సవిత ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతూ, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై మొదట సంతకం చేశారన్నారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు బీసీ అభ్యర్థులే సాధించాలన్నది లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాల ద్వారా బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ శిక్షణా కాలంలో నెలకు రూ.1500ల స్టయిఫండ్ తో పాటు మరో రూ.1000ల పుస్తకాల కొనుగోలుకు అందజేశామన్నారు.

**ఆన్ లైన్ కోచింగ్ కు అందరూ అర్హులే...**

ఆఫ్ లైన్ లో కోచింగ్ కు పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసే వారితో ఆర్థికంగా ఉన్న వెనుకబడిన వారికి లబ్ధి కలిగే ఆన్ లైన్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. దరఖాస్తు చేసుకున్న బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులందరికీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు. ప్రస్తుతం 3,189 మంది దరఖాస్తులొచ్చాయన్నారు. ఇంకెంతమందైనా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్ అందజేస్తామన్నారు.

**ఆచార్య యాప్ ద్వారా కోచింగ్**

కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ద్వారా ఆన్ లైన్ డీస్సీ కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య పేరుతో యాప్ రూపొందించారన్నారు. ఈ 24 గంటలూ పనిచేయడంతో పాటు అభ్యర్థులు రోజులు ఎన్ని పర్యాయాలైనా యాప్ ను ఓపెన్ చేసేలా రూపొందించామన్నారు. ఈ యాప్ లో నిష్ణాతులైన అధ్యాపకుల బోధనలు, అన్ని సబ్జెక్టులకు చెందిన మెటీరియళ్లు, పాత డీఎస్సీ క్వశ్చన్ పేపర్లు అందుబాటులో ఉంటాయన్నారు. యాప్ చార్ట్ బాక్స్ రూపొందించామని, ఆ బాక్స్ లో సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు తెలిపితే తక్షణమే సిబ్బంది స్పందించిన సమాధానాలు తెలుపుతారన్నారు. టెక్నికల్ సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతి జిల్లాకు ఇద్దరిని నియమించామన్నారు. ఆ ఇద్దరితో వాట్సాప్ గ్రూప్ రూపొందించామని, టెక్నికల్ సమస్యలు ఆ గ్రూప్ లో చెబితే, వారు పరిష్కరిస్తారని మంత్రి సవిత వెల్లడించారు.

**ఆఫ్ లైన్ శిక్షణ పొందిన వారికీ ఆన్ లైన్ శిక్షణ**

ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ కు ఆఫ్ లైన్ ద్వారా శిక్షణ పొందిన డీఎస్సీ అభ్యర్థులే అర్హులేనని మంత్రి సవిత వెల్లడించారు. మెగా డీఎస్సీ పోస్టుల భర్తీలో అత్యధిక మంది బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ అందిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అత్యధిక ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్సీ అభ్యర్థులతో మంత్రి సవిత తమ సెల్ ఫోన్లలో శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఆచార్య యాప్ ను డౌన్ లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, జేడీ తునాజరాణి, శ్యామ్ ఇన్ స్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పనంగా విశాఖలో భూముల పందేరం

**మొదటి పేజీ తరువాయి**

ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు.. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యం లేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి..
దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు- ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది.



అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖపట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు- ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు. లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు-. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వడం, అందులో 8శాతం కమిషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడని అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు-.. ఇంకోరోజు ఐపీఎస్ అధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదన్నారు. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి విరుచుకుపడిందని, ప్రజలపై భారం పెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో 4 లక్షల పింఛన్లు తీయించారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా దిగజార్చారని జగన్ విమర్శించారు. జగన్ హయాంలో డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేవని గుర్తుచేశారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన జగన్, 'జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ప్రజలు మోసాన్ని గుర్తించి ఆయనను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తారని జగన్ హెచ్చరించారు.

# గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు.

చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి
పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## అధిక ఉష్ణోగ్రతలు.. 7 జిల్లాలకు రెడ్ అలర్ట్

ఈ ఏడు జిల్లాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## బీజాపూర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి

నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఏప్రిల్ 21న ప్రారంభమైంది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో నలుగురు మహిళలు సహా ఐదుగురు నక్సలైట్లు లొంగిపోయిన కొన్ని రోజుల తర్వాత ఈ ఆపరేషన్ ప్రారంభమైందని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) తెలిపింది.

## బీహార్‌లో 13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ

తాజాగా 13,480 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల్లో మోడీ ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. బీహార్ మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలను బలోపేతం చేసేవిధగా రూపొందించిన పలు రకాల ప్రాజెక్టులను ప్రధాని మోడీ గురువారం మధుబనిలో ప్రారంభించారు.కాగా, బీహార్ గోపాల్‌గంజ్ జిల్లా 340 కోట్ల రూపాయలతో నిర్మించే ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్‌కు మోడీ ఈరోజు శంకుస్థాపన చేశారు. అలాగే 1,170 కోట్ల విలువైన కొత్త విద్యుత్ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. 5,030 కోట్లకు పైగా విలువైన ఇతర ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విచారణ చేపట్టాలి

గురువారం న్యూ ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమైంది. ఈ దాడిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ నేత కె.సి. వేణుగోపాల్ హాజరయ్యారు.పాకిస్తాన్ చేసిన పిరికి, ప్రణాళికాబద్ధమైన ఉగ్ర చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి . దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. అని సిడబ్ల్యుసి తీర్మానం పేర్కొంది. ఈ ఘటనను బిజెపి అధికారిక మరియు పరోక్ష మార్గాల (సోషల్‌మీడియా) ద్వారా అసమ్మతి, అపనమ్మకం, మత ఘర్షణలు వ్యాపించేందుకు వినియోగించుకుంటోందని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యల దృష్ట్యా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. "పహల్గాం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రాంతం. ఇక్కడ మూడంచెల భద్రత ఉంటుంది. కేంద్ర హెూంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి దాడికి దారితీసిన నిఘా వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించడం అత్యవసరం. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రశ్నలను లేవనెత్తాల్సి వుంది. దారుణంగా జీవితాలను నాశనం చేసిన కుటుంబాలకు నిజంగా న్యాయం జరిగే ఏకైక మార్గం ఇదే " అని తీర్మానంలో పేర్కొంది. భారతదేశ సమగ్రతను నిలబెట్టేందుకు, పర్యాటకులను రక్షించడానికి నిస్వార్థంగా ప్రయత్నించి అమరులైన స్థానిక గుర్రపుస్వారీ వ్యక్తి, టూరిస్ట్ గైడ్‌లకు సిడబ్ల్యుసి నివాళులర్పించింది.

## ట్రంప్ టారిఫ్‌లపై యుఎస్ కోర్టుకు 12 రాష్ట్రాలు

అమెరికా అధ్యక్షులు ట్రంప్ అమలు చేసిన విధానం చట్టబద్ధంగా అధికారాన్ని వినియోగించడానికి బదులుగా ఇష్టానుసారంగా వ్యవహరించినట్లుగా ఉందని దావాలో తెలిపాయి. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం ఆధారంగా తాను ఏకపక్షంగా సుంకాలు విధించవచ్చన్న ట్రంప్ వాదనను ఈ వ్యాజ్యం సవాలు చేసింది. సుంకాలు చట్టవిరుద్ధమని ప్రకటించాలని, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు వాటిని అమలు చేయకుండా నిరోధించాలని కోర్టును కోరాయి. ఒరెగాన్ , అరిజోనా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, ఇల్లినాయిస్, మయినె, మిన్నెసోటా, నెవాడా, న్యూమెక్సికో, వెర్మోంటో, న్యూయార్క్ రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి.ట్రంప్ టారిఫ్ పథకం పిచ్చిపట్టిన విధానం అని అరిజోనా అటార్నీ జనరల్ క్రిస్ మేయస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ఆర్థిక నిర్లక్ష్యమే కాకుండా చట్టవిరుద్ధమని అన్నారు. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితి విదేశాల నుండి అసాధారణమైన మరియు తీవ్రమైన ముప్పు ఎదురైనపుడు మాత్రమే అమెరికా అధ్యక్షులు అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టాన్ని అమలు చేయగలరని వాదించారు. టారిఫ్‌ల విధింపుతో అధ్యక్షులు రాజ్యాంగ క్రమాన్ని ఉల్లంఘించారని, ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థలో గందరగోళానికి దారితీసిందని పేర్కొన్నారు. గతవారం కాలిఫోర్నియాలోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టులో ట్రంప్ విధానాలపై డెమోక్రాట్ నేత, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ దావా వేసిన సంగతి తెలిసిందే. దేశంలో అతిపెద్ద దిగుమతి దారుగా ఉన్న తన రాష్ట్రం బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోనుందని పేర్కొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా ఉధంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఈరోజు జమ్మూ కాశ్మీర్ పోలీసులతో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ లో తెలిపింది. భద్రతా దళాలు, ఉగ్రవాదుల భీకర కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ దాడిలో జవాన్ కు తీవ్ర గాయపడ్డారు. ఉత్తమ వైద్య ప్రయత్నాలు ఉన్నప్పటికీ మరణించారని ఆర్మీ తెలిపింది. ఘటన స్థలం నుండి చివరి నివేదికలు వచ్చినప్పుడు ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు తెలిపారు.

## పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన ప్రకాష్‌రాజ్

"ఈ అనాగరిక దాడి అమాయకులపై జరిగిన దాడి మాత్రమే కాదు, కాశ్మీర్‌పై దాడి. శతాబ్దాల సంప్రదాయాలకు జరిగిన అవమానం. మన విశ్వాసాన్ని దెబ్బతీసేలా దుష్ట ప్రయోజనాల కోసం చేసిన దారుణచర్య. ఈ దుశ్చర్యకు మా రక్తం మరిగిపోతోంది. ఇలాంటివి జరిగిన ప్రతిసారీ, చేయని పనికి అవమాన భారాన్ని మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో మరోసారి నిస్సందేహంగా చెబుతున్నా. దీనిని అస్సలు క్షమించం.. ఇది నిజంగా భయంకరమైన చర్య. అంతకుమించి పిరికిపంద చర్య. మన ఇంటికి వచ్చిన అతిథులపై జరిగిన ఈ క్రూర చర్యకు నిజంగా సిగ్గుపడుతున్నాం. దయచేసి మమ్మల్ని ఈ దృష్టి నుండి మాత్రం చూడొద్దని వేడుకుంటున్నా. ఇది నిజమైన కాశ్మీరీలు చేసింది కాదు. మా తల్లిదండ్రులు హంతకులను పెంచి పోషించలేదు. ఇది సిగ్గుపడాల్సిన అంశం. మీరు ఏం ఆశించి ఇటువంటి దారుణ హింసకు పాల్పడ్డారో తెలియదు. మీ చర్య కొన్ని కుటుంబాలను నాశనం చేసింది. పిల్లలను అనాథలుగా మార్చింది. కాశ్మీర్ ఆట స్థలం కాదు. యుద్ధం క్షేత్రం అంతకన్నా కాదు. అతిథులకు స్వాగతం పలికే ప్రదేశం. మీరు కశ్మీర్‌లో ప్రశాంతంగా ఉండటానికి వచ్చారు. కానీ, మేము మిమ్మల్ని కాపాడలేకపోయాం. అందుకు క్షమించమని అడుగుతున్నాం" అని పోస్ట్‌లో పేర్కొన్నారు.

## జూన్ 1న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు తుది పరీక్ష

విశాఖ, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జూన్ 1న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాత పరీక్ష నిర్వహించనున్నారు. 2023 జనవరిలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షకు 4.59 లక్షల మంది హాజరుకాగా.. మొత్తం 95,208 మంది అర్హత సాధించిన విషయం తెలిసిందే.





## టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించండి - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

సూర్య - వేంపల్లి

ఐదు మండలాలకు కూడలి గా ఉన్న వేంపల్లి పట్టణంలో ఉన్న టి.టి.డి కల్యాణ మండపాన్ని తెరిపించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డి తో కలసి తిరుపతిలో టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 1998లో వేంపల్లిలో పేద ప్రజల వివాహాది శుభాకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా టీటీడీ వారి నిధులతో కల్యాణమండపాన్ని నిర్మించారని చెప్పారు. ఐతే గత వైకాపా ప్రభుత్వం 2020నుండి పునర్నిర్మాణం పేరుతో పనులు ప్రారంభించి ఇంతవరకు 90శాతం పనులు పూర్తి చేసారని తెలిపారు. మిగిలిన 10శాతం పనులకు నిధులు కేటాయించి కల్యాణమండపాన్ని ప్రారంభించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా గండి క్షేత్రానికి సంబందించి టీటీడీ వారి అదీనం లో ఉన్న ఒక కేజీ 171గ్రాముల బంగారం, 65కేజీల వెండి ని ఇప్పించాలని కోరినట్లు తెలిపారు.అలాగే గండి క్షేత్రంలో స్వామి వారి ప్రసాదం తయారు చేయుటకు లడ్డు పోటుకు కావాల్సిన నిధులు మంజూరు చేయించాలిసింది గా కోరగా త్వరలో జరిగే పాలక మండలి సమావేశంలో చర్చించి కల్యాణమండపం ప్రారంభం తో పాటు గండికి రావాల్సినవన్నీ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, దశరథ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

సూర్య - రాయచోటి టౌన్



రాయచోటి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిపిత మహాత్మా గాంధీజీకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ 24 ,1993 నాడే 73వ రాజ్యాంగ సవరణ చట్టం'1992 అమలులోకి వచ్చిందని, అందుకే ఏప్రిల్ 24 న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం గా జరుపుకుంటున్నామని మండల విస్తారాణాధికారి అయిన సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ రాజ్యాంగ సవరణ దేశ వ్యాప్తంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ కు దిశా నిర్దేశం ఇచ్చిందని తెలిపారు. 3 అంచెల వ్యవస్థ ను తప్పనిసరి చేశారని మండల విస్తారాణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి యం.మధుసూధన రెడ్డి, కార్యాలయ సిబ్బంది, హౌసింగ్ ఎ.ఈ రామ్మోహన్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రం లో ఇక పేదల ఇళ్లపై సోలార్ ప్యానెల్

సూర్య - అమరావతి

ఏపీలోని కాలనీల్లో నిర్మాణాలు చేపడుతున్న పేదల ఇళ్లపై పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. ఎస్సీలకు, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తామని, బీసీలు, ఇతర వర్గాలకు ప్రభుత్వం అందించే రాయితీ పోనూ అవసరమైన మిగతా మొత్తాన్నిరుణం అందించేలా చర్యలు చేపట్టామని వివరించారు. ఇప్పటికే రుణం ఇచ్చేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయని అజయ్ జైన్ పేర్కొన్నారు.


## పదవ తరగతి విద్యార్థినిని అభినంధించిన రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి

సూర్య - రైల్వే కోడూరు



రైల్వే కోడూరు మండలం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న చియ్యవరం గీతిక పదవ తరగతిలో 600 మార్కులకు 587 మార్కులు సాధించడంతో విషయం తెలుసుకున్న రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో గీతికకు సన్మానం చేసి అభినందించి సీల్డ్ బహుకరించారు. అలాగే ఇంతటి ఘన విజయానికి తోడ్పాటు అందించిన గీతిక తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సివిక్స్ ఉపాధ్యాయులు క్రిష్ణయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, వంశీ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



సూర్య - రైల్వే కోడూరు

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరులో మహాత్మా గాంధీ చిత్రపటానికి పంచాయతీరాజ్ ఈ ఈ రామచంద్రనాయక్ , ఎంపీడీవో నాగార్జున రావు లు పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి మండలంలోని సర్పంచ్ లు,ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీటెక్ రవి

సూర్య - సింహాద్రిపురం



సింహాద్రిపురం మండలం లోని అంకాలమ్మ గూడురు గ్రామంలో అంకాలమ్మ తల్లీ తిరుణాల సందర్భంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు గ్రామ టీడీపీ నాయకులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు.శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరంఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిభింబించేలా బండలాగుడు పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. రైతులందరూ రాజికియాలతో సంబంధం లేకుండా ఈ పోటీలను భక్తిశ్రద్దలతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు వెంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి,తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి,పులివెందుల మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వేముల మండల టీడీపీ నాయకుడు అంకిరెడ్డి అంకాలమ్మ గూడురు టీడీపీ నాయకులు, అమర్నాథ్ రెడ్డి, అంకి రెడ్డి, బాబు రెడ్డి, సాంబశివరెడ్డి,శివ మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సదాశివ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఆలయ కమిటీ చైర్మన్ సోమా కొండారెడ్డి ,సభ్యులు పాల్గొన్నారు.

## మిగులు ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలోనే కొనసాగించాలి

### - నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస రాజు

సూర్య - రాయచోటి



రాష్ట్రంలో 117 ఉత్తర్వు రద్దు ద్వారా ఉన్నత పాఠశాలలో అనేకమంది గణితము,తెలుగు,ఆంగ్లము, సాంఘిక శాస్త్రము పాఠశాల సహాయకులు ఎక్కువ సంఖ్యలో మిగులు ఉపాధ్యాయులుగా తేలుతున్నందున వారిని అదే ఉన్నత పాఠశాలలోనే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రము రాయచోటి లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 117 ఉత్తర్వును రద్దు చేయడం బదిలీల చట్టం ద్వారా ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా మెగా డీఎస్సీ నిర్వహించుటకు ప్రకటన విడుదల చేయడం తదితర అంశాల ద్వారా రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతుండడం హర్షించదగ్గ విషయమని అదే విధంగా 117 ఉత్తర్వు రద్దు ద్వారా ఉన్నత పాఠశాలల్లో అధిక సంఖ్యలో మిగులు ఉపాధ్యాయులుగా తేలుతున్న పాఠశాల సహాయకులను అదే ఉన్నత పాఠశాలలో సర్దుబాటు అయ్యే విధంగా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ముఖ్య నాయకులు వేణు గోపాల్ రావు, మధుసూదన్ రెడ్డి,నరసింహా రెడ్డి, పక్కీర, బచ్చల శ్రీనివాసులు, మురళీమోహన్ రాజు, కులశేఖర్ రెడ్డి, గోవిందునాగరాజ, ఆసిఫ్, రాజగోపాల్, వెంకట్రామ రాజు పాల్గొన్నారు.

## దాహం వేస్తుంది మంచి నీళ్లు ఇవ్వరా..!!

- దాహం దాహం అంటున్న చిన్న వెంతుర్ల దళితవాడ వాసులు
- రెండు నెలలుగా ఇదే తీరు - పట్టించుకోని అధికారులు

సూర్య - జమ్మలమడుగు



నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం చిన్నవెంతుర్ల గ్రామం దళిత కాలనీవాసుల ఆవేదన... దాదాపు నెలలు తరబడి మంచి నీళ్లు రాని వైనం. పట్టించుకోని సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాళీ బిందెలతో ధర్నాకు దిగిన దళితులు. తీవ్రమైన వేసవికాలంలో బుక్కెడు నీటి కోసం కాలనీవాసులు ఎదురుచూసిన దుస్థితి ఏర్పడింది గత రెండు నెలలుగా ఏ ఒక్క అధికారులు దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఏమాత్రం స్పందించలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజంతా పొలాలలో కష్టపడి కూలినాలు చేసుకొని జీవనం కొనసాగిస్తుంటే మరోవైపు త్రాగునీటి సమస్య మమ్మల్ని వేధిస్తుందని అంటున్నారు 43 డిగ్రీలు పైబడి ఎండ కాస్తుంటే ఆ ఎండలో చాలా నీటి సమస్యలకు ఎదురుచూడాల్సిందే పొలాల్లో కష్టపడి జీవనం కూలి పనులు చేసుకుని వస్తే ఇంటికి వస్తే ఇంటి దగ్గర స్నానం చేసి దానికి కూడా నీరు లేక అవసాట్లు పడాల్సిన దుస్థితి వచ్చింది ఇప్పటికైనా సంబంధించి అధికారులు, ఆర్డిఓ చొరవ తీసుకుని మంచినీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## 28న ఆర్పీల సమస్యలపై కలెక్టరేట్ వద్ద ఆందోళన

సూర్య - కడప అర్బన్




పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేసే రిసోర్స్ పర్సన్ (ఆర్పి) పని భారం పెంచే మహిళా వికాస్ యాప్ ను రద్దు చేసి వేతనాలు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని 28 కడప కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా అర్పి యూనియన్ నాయకురాళ్ళు పద్మ విజయలక్ష్మి కళావతి విజయ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక రాజారెడ్డి వీధిలోని ఎస్టియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో 16 ఏళ్లుగా కనీస వేతనాలకు నోచుకోకుండా పనిచేస్తున్న ఆర్పిలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాలపరిమితి జిఓను రద్దు చేయకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తూ అకారణంగా తొలగించేందుకు ముందుకు వస్తే చూస్తూ ఊరుకోబోవమని తక్షణం కాలపరిమితి జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చిరుద్యోగులైన ఆర్పిలను ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులు వేధింపులకు, బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఆర్పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆర్పిలకు ఇచ్చేది తక్కువ వేతనమైనా ప్రభుత్వం లేనిపోని నిబంధనలు పెట్టడంతో చాలా మందికి రూ.ఐదు వేలకు మించి వేతనం రావడం లేదని కనీస వేతనం 18000/- రూ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యక్రమాల మొదలుకొని ముఖ్యమంత్రి నిర్వహించే సభలకు, కార్యక్రమాలకు మహిళలను తరలించేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొంటున్న ఆర్పీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని మరి కొంతమంది అధికారులు ఆర్పీలను ఇబ్బందులకు గురిచేస్తు లాగిన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వేతనాలు వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, అర్పీలందరికీ గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. వెంటనే ఆర్పీల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్పీలో యూనియన్ నాయకురాలు క్రాంతి గాయత్రి వెంకట సుబ్బమ్మ రాధిక ఇందిరా చాందిని వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట లో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు




సూర్య - ఒంటిమిట్ట

మండల కేంద్రమైన వంటివిట్ట గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలకు గ్రామసభ సమావేశమ ఉప సర్పంచ్ పసుపులేటి భారతి గహ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి సయ్యద్ ఖాదర్ బాషా హాజరై గ్రామపంచాయతీ వ్యవస్థ1992 73వ రాజ్యాంగ సట్టా సవరణ జరిగినది 1993 ఏప్రిల్ 24 న అమలులోకి రావడం జరిగినది 2010ఏప్రిల్ 24 న పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గౌరవ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రారంభించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి జనన మరణ ధ్రువీకరణ పత్రం వదులుకొని మానవుడు పుట్టినప్పుడు నుండి చనిపోయే వరకు కూడా అన్ని సౌకర్యాలు గ్రామపంచాయతీ ద్వారా కల్పించబడుచున్నవి దేవదేవుడైనటువంటి ఏకశిలా నగరంలో గ్రామ ప్రజలు పుట్టడం చాలా పుణ్యఫలం ప్రజలందరూ ఒంటిమిట్ట గ్రామంలో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లకు శాలువాలతో సత్కరించి వారికి పప్పు ఉప్పు చక్కెర కాయగూరలు ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ చేసే వస్తువులను జిల్లా పంచాయతీ అధికారి వారి, ఉపసర్పంచ్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ ప్రజలు వార్డు మెంబర్లు గ్రీన్ అంబాసిడర్స్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రతి రైతు భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి

సూర్య - జమ్మలమడుగు



ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటుందని అవసరం మేరకే ఎరువులను వాడుకొని పెట్టుబడులను తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం జమ్మలమడుగు మండలంలోని గుడెం చెరువు రైతు సేవా కేంద్ర పరిధిలోని అంబవరంగ్రామంలో వ్యవసాయ సహాయకుడు శివశంకర్ సమక్షంలో రైతుల పొలాల్లో శాస్త్రీయంగా మట్టి నమూనాలను సేకరించారు. సేకరించిన మట్టి నమూనాలను భూసార పరీక్ష కేంద్రం ఊటుకూరు కడప పంపనున్నట్లు తెలిపారు. వీటికి క్యూఆర్ కోడ్ జతపరిచి రైతుతో సెల్ఫీ ఫోటో అప్లోడ్ చేయడం జరిగింది. దీనివలన భూమిలో ఉన్న పోషకాల స్థాయి సేంద్రీకర్బనం ఎంత శాతం ఉన్నది తెలుసుకోవచ్చున్నారు దీనిని బట్టి ఎరువుల వాడకాన్ని చేపడితే అనవసరమైన పెట్టుబడులను తగ్గించుకోవచ్చని తెలిపారు. తర్వాత రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య, వ్యవసాయ యాంత్రీకరణ ప్రకృతి వ్యవసాయం విధానాలపై అవగాహన కల్పించారు. జొన్న పండించిన రైతులు రాష్ట్ర పౌరసరపర సంస్థ ద్వారా క్వింటాలు మద్దతు ధర రూ. 3371 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు శివశంకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చాలి




సూర్య - సుండుపల్లి

ప్రతి గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చి గ్రామ స్వరాజ్ సాధించేందుకు కృషి చేయాలని అధికారులు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో, సుండుపల్లి మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి నేతలు పలువురు ఎంపీడీఓ,పంచాయితీ కార్యాలయాల సిబ్బందిలతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు, ప్రతీ గ్రామాన్ని స్వర్ణ పంచాయతీగా మార్చి, గ్రామ స్వరాజ్ సాధించేందుకు ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని సదుద్దేశంతో ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత రామ జగదీష్, టీడీపీ నేత శివరాం నాయుడు, జనసేన నాయకుడు రామ శ్రీనివాసులు మహిళా నేత రెడ్డిరాణి, ఈ ఓ పి ఆర్ డి, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు, పంచాయితీ సెక్రటరీలు రామ రాజు, రామ్మోహన్, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, సిబ్బంది, పంచాయితీ కార్యాలయ సిబ్బంది పలువురు జనసేన టీడీపీ బీజేపీ శ్రేణులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం ఇన్ ఛార్జి ఎంపిడిఓ గా మల్లికార్జున రావు బాధ్యతలు

సూర్య - బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పని చేస్తున్న మల్లికార్జున్ రావుకు బ్రహ్మంగారిమఠం ఇన్ ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు. బ్రహ్మంగారిమఠం ఎంపీడీవో గా పనిచేస్తున్న వెంగముని రెడ్డి వ్యక్తిగత సెలవులు నిమిత్తం 40 రోజులు పాటు సెలవులలో ఉండనున్నారు. వ్యక్తిగత సెలవుల నిమిత్తం వెళ్లడంతో ఆ 40 రోజులు పాటు సెలవులలో ఉన్నందువలన అప్పటి వరకు ఆయన స్థానంలో ఇన్ ఛార్జి ఎంపీడీవో గా మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం




సూర్య - వీరబల్లి

మండల పరిధిలోని మట్లి గ్రామపంచాయతీలో మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గత వారం రోజుల నుండి మహాభారత యజ్ఞం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని చేపట్టారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి మండల నలుమూల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి విశేషంగా ప్రజలు తరలి వచ్చారు.అలాగే మహాభారత యజ్ఞంలో భాగంగా హరికథ భాగవతారని సీతామాలక్ష్మి చే పాండవ వనవాసం హరికథ చెప్పడం జరిగింది. రాత్రిపూట కళాకారుల చేత గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించారు. ఈ విధంగా ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి ద్వితీయ స్థానంలో నిలిచిన వీరబల్లి విద్యార్థిని

సూర్య - వీరబల్లి



వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారిపల్లె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదివిన ఆర్.మేఘన,10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 గాను 595 మార్కులు సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. అన్నమయ్య జిల్లా మారుమూల ప్రాంతమైన వీరబల్లి మండలం పెద్దివీడు గ్రామీణ ప్రాంతంలో చదివి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచినందుకు అమ్మాయి తల్లిదండ్రులు ఆ పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక మండలంలోని ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వీరభద్ర మండలంలో బాలికల టాపర్లుగా నిలిచారు వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అప్ప ఆలిప్ 578 మార్కులు.బాలికే టాపర్గా నిలిచారు . సుహాన కణం అనే బాలిక 577 మార్కులు. యమునా 545 మార్కులు. నమ్రత 516 మార్కులు సాధించారు ఎంఈఓ. ఉపాధ్యాయులు అమ్మాయిలు అభినందించారు. ఘనంగా పాఠశాలలో వార్షికోత్సవాలు. అన్ని పాఠశాలల్లో. ఇందులో భాగంగా బట్టుపల్లె ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు అనంతరం ఉపాధ్యాయులు వీడ్కోలు పలికారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "పది"లో మేరిసిన ఆణిముత్యాలు

సూర్య తడ

పదవ తరగతి పరీక్ష ఫలితాలో పేదింటి బిడ్డలు సత్తా చాటారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు తడ మండలంలో పదవ తరగతి పరీక్షలకు 310 మంది విద్యార్థులు హాజరయ్యారు అందులో 207 మంది ఉత్తీర్ణత సాధించారు మండలం మొత్తంగా 67% శాతం ఉత్తీర్ణత సాధించారు తడ బాలికల పాఠశాలకు చెందిన టి వర్షిణి 567/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో సంపాదించింది రెండవ స్థానానికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు అందులో చిన్నమాంబట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వెండ్లురుపాడు గ్రామానికి చెందిన నల్లపాటి వాసు కుమార్తె నల్లపాటి వర్షిత 565/600 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం సంపాదించింది చిన్న మాంబట్టు జిల్లా పరిషత్ పాఠశాలలకు చిన్న మాంబట్టు గ్రామానికి చెందిన మన్నె గోపాల్ కుమార్తె మన్నె శ్రావ్య 550/600 మార్కులు సాధించి పాఠశాలలో రెండవ స్థానం సంపాదించింది ఎన్ ఎం కండ్రిగ గ్రామానికి చెందిన కామిరెడ్డి నారాయణరెడ్డి కుమారుడు కామిరెడ్డి కార్తీక్ రెడ్డి 537/600 మూడవ స్థానంలో నిలిచారు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అధికమార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు, చిన్నమాంబట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పణివేణి విద్యార్థులను అభినందించారు





సూర్య
## సంపాదకీయం

# భారత్ యాక్షన్ షురూ..



కశ్మీర్ లోని పెహల్ గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లోని పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్ర దాడి వెనుక దాయాదీ దేశం పాకిస్తాన్ హస్తం ఉందని నిర్ధారించిన భారత్ పాక్‌తో సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన భద్రతపై కేబినెట్ కమిటీ భేటీలో కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఈ నిర్ణయంతో పాక్ తో భారత్ సంబంధాలు పూర్తిగా రద్దు అవుతాయి. పాక్ పౌరులను ఏ రకంగానూ భారత్ లోకి అనుమతించరు. అంతేకాకుండా పాక్ తో దౌత్యపరమైన సంబంధాలు కూడా పూర్తిగా నిలిచిపోనున్నాయి. భద్రతపై కేబినెట్ కమిటీ భేటీ ముగిసిన వెంటనే కేంద్రం తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ప్రస్తుతం భారత్ లో ఉన్న పాక్ పర్యాటకులతో పాటు ఇతరత్రా పనుల నిమిత్తం భారత్ వచ్చిన ఆ దేశ పౌరులు భారత్‌ను వీడేందుకు కేవలం 48 గంటల వ్యవధిని ఇస్తున్నట్లు మిస్రీ తేల్చి చెప్పారు. అంటే.. గురు, శుక్రవారా ల్లోగా పాక్ పౌరులు భారత్ ను వీడాల్సి ఉంటుంది. ఇకపై భారత్ లోకి పాక్ పర్యాటకులను గానీ, ఇతరత్రా ఏ కారణాలతో అయినా గానీ ఆ దేశ పౌరులను అనుమతించేది లేదని కూడా తేల్చి చెప్పారు. అంతేకాకుండా భారత్ లోని పాక్ హైకమిషనర్‌ను దేశం వదిలి వెళ్లిపోవాల్సింది ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. పాక్ ఇప్పటిదాకా కొనసాగుతున్న భారత సంబంధాలు పూర్తిగా స్తంభించనున్నాయి. ఇరు దేశాల మధ్య ఉన్న అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేస్తున్నట్లుగా మిస్రీ వెల్లడించారు. అంతేకాకుండా ఇరు దేశాల మధ్య అమలు అవుతున్న సింధూ జలాల ఒప్పందాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లుగా కూడా కేంద్రం నిర్ణయం తీసుకుందని ఆయన ప్రకటించారు. జమ్మూకశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ ఉందని భారత్ నిర్ధారణకు వచ్చింది. ఆదేశంపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందన్న దానికి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. 1960లో ఒప్పందం చేసుకున్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇస్లామాబాద్‌లోని భారతీయ హైకమిషన్‌ను మూసివేయాలని నిర్ణయించారు, అలాగే పాకిస్తాన్ నుంచి భారత దౌత్యవేత్తలను వెనక్కి రప్పించాలని నిర్ణయించారు. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ సైనిక సలహాదారులను "పర్సోనా నాన్ గ్రాటా" గా ప్రకటించారు, వారిని దేశం విడిచి వెళ్లమని ఆదేశించారు. పాకిస్తాన్‌తో అన్ని నయతంత్ర సంబంధాలను తెంచుకునే దిశగా పరిశీలన చేస్తున్నారు. పాక్ హైకమిషనర్‌ను ఇండియా నుంచి పంపించేయాలని నిర్ణయించారు. పెహల్ గాం ఉగ్ర దాడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల మార్గదర్శకత్వంలోనే జరిగిందని, దాడికి పాకిస్తాన్ సైన్యాధిపతి నుంచి కూడా పూర్తిగా సహకారం అందిందన్న ఆధారాలు కూడా లభ్యమయ్యాయి. దీంతోనే ఈ దాడిని ఈజీగా తీసుకోరాదన్న నేపథ్యంలో కేంద్రం కఠిన నిర్ణయాన్ని తీసుకుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. పహల్గామ్‌లో జరిగిన దారుణ ఉగ్రదాడి వెనుక ఉన్నది తామేనంటూ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకోవడంతో, ఈ సంస్థ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈ దాడిలో 25 మందికి పైగా పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనతో 'టీఆర్ఎఫ్' గురించి మరోసారి చర్చ మొదలైంది. అసలు ఈ టీఆర్ఎఫ్ ఎవరు? దీని వెనుక ఎలాంటి శక్తులు పనిచేస్తున్నాయి? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. 2019 ఆగస్టులో కేంద్రం ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత పాక్ ప్రోత్సహంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ, పాకిస్థాన్ ఉగ్రసంస్థ లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తున్నట్టు గుర్తించారు. ఏర్పడిన తక్కువ సమయంలోనే ఈ సంస్థ కశ్మీర్ లో తన ఉనికిని చాటుకుంది. హిజ్బుల్ ముజాహిదీన్, జైషే మహ్మద్ లాంటి ఉగ్ర సంస్థల సభ్యులను టీఆర్ఎఫ్‌లో చేర్చుకుని, దాడులకు సరికొత్త వ్యూహాలను రచించింది. భారత హోంమంత్రిత్వ శాఖ 2023 జనవరిలో ఈ సంస్థను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం నిషేధించిందిఈ సంస్థకు షేక్ సజ్జాద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, బాసిత్ అహ్మద్ దార్ ఆపరేషనల్ చీఫ్‌గా వ్యవహరించారు. ఈ సంస్థ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన హింసను రెచ్చగొడుతోంది. తాజాగా పహల్గామ్‌లో జరిగిన దాడి ఈ వ్యూహానికే ఉదాహరణగా చెబుతున్నారు. 2018లో ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్‌లో పెట్టడంతో, లష్కరే తోయిబా తరఫున పాక్ గూఢచార సంస్థ (ఐఎస్ఐ) ఈ టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని విశ్లేషకులు చెబుతున్నారు. అంతర్జాతీయంగా దృష్టి మరల్చేందుకే కొత్త పేరుతో పాత ఉగ్ర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పాక్ ఈ వ్యూహానికి తెరతీసింది. ఈ సంస్థ గతంలో గందర్‌బల్‌లో ఓ వైద్యుడితో పాటు కార్మికులు సహా ఏడుగురిని పొట్టనబెట్టుకుంది. అంతేకాకుండా 2020లో కుప్వారా సెక్టార్‌లో జరిగిన పోరులో ఐదుగురు భారత జవాన్లు వీరమరణం పొందడం కూడా ఇదే సంస్థ పనే. ప్రస్తుతం అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో ఈ సంస్థ కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. పహల్గామ్ ఘటన తర్వాత ఈ సంస్థపై మరింత నిఘా పెంచారు. మొత్తం మీద టీఆర్ఎఫ్ సంస్థ కశ్మీర్ లో మరోసారి నెత్తుటి మరకలు చల్లేందుకు సిద్ధపడుతోందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో టీఆర్ఎఫ్‌పై భద్రతా దళాల పోరాటం మరింత తీవ్రతరం కానుంది.



కన్నెగంటి సజ్జనరావు
ఎడిటర్,
సూర్యదినపత్రిక విజయవాడ
9948036048

# ఉగ్రవాదం ముసుగులో మానవ మృగాలు

## -టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్

సూర్య - శ్రీకాళహస్తి టౌన్



కాశ్మీర్ లో ప్రకృతి అందాలకు నిలయం నిన్న మంగళవారం ఉగ్రవాదుల ఉన్మాద చర్యతో హృదయ విదారకంగా రక్తపు మడుగులలో అభాగ్యుల మరణాలతో ఆప్తుల అరణ్య రోదనలతో యావత్ భారతావని హృదయాలను కలిచి వేసిందని టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు, కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం అభం శుభం ఎరుగని అమాయక పర్యాటకుల పై హఠాత్తుగా ఉగ్రవాదులు దాడికి పాల్పడి విచక్షణా రహితంగా కాల్పులు జరిపి పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం 24 గంటలలో తగిన గుణపాఠం నేర్పబోతుందన్నారు! సైనిక దుస్తులలో వచ్చిన ముష్కరులు మతం అడిగి మరీ మారణకాండకు దిగడం, భార్య కళ్ళ ముందే భర్తను కాల్చి చంపడం, హనీమూన్ వచ్చిన జంటలో భర్తను చంపడం, కుమార్తె చూస్తుండగా తండ్రిని చంపడం పిరికి పందల చర్య అన్నారు, పహల్‌గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగు వాసులు మృతి చెందడం, అందులో కావలికి చెందిన మధుసూదన్ బెంగళూరులో స్థిరపడ్డారని, మధుసూదన్ కుటుంబం ఫ్యామిలీతో కలిసి కశ్మీర్ పర్యటనకు వెళ్లారని అలాగే విశాఖకు చెందిన చంద్రమౌళి చంపవద్దని వేడుకుంటూ ప్రాణ రక్షణ కోసం పారిపోతున్నా వెంటాడి కాల్చి చంపడం హృదయ విదారకమని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ లో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేసే దిశగా కఠినమైన నిర్ణయం తీసుకొని ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా శిక్షిస్తుందని యావత్ భారతావని ఎదురు చూస్తుందన్నారు, కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మ స్థైర్యాన్ని కల్పించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని విజయ్ కుమార్ భగవంతుని ప్రార్థించారు...

# ప్రభుత్వ భూముల ఆక్రమణల నుంచి కాపాడండి : యార్లగడ్డ

సూర్య-గన్నవరం :




జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఆక్రమణల నుండి కాపాడాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు సూచించారు. గురువారం మధ్యాహ్నం మచిలీపట్నంలో జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ వాళ్లను కాపాడలేనప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు ఉండేటని యార్లగడ్డ ప్రశ్నించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన మన రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధ కృషి చేయాలని కోరారు. రైతుల సమస్యలను అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని రైతులను ఎక్కువసార్లు ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం వలన ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా రైతులకు సాగునీరు సకాలంలో అందించడంతోపాటు కాలువ చివరి భూములు కూడా పుష్కలంగా సాగునీరు అందించగలిగితే రైతు ఇబ్బందులు చాలావరకు తొలిగిపోతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో ఒకసారి పరిశీలిస్తే మన జిల్లా నుంచి ఎక్కువ శాతం వలసలు ఉన్నాయని వలసల నివారణకు పారిశ్రామిక అభివృద్దే శరణ్యమన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయగలిగితే మన జిల్లా నుంచి యువత వలసలు ఆగిపోతాయని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత కుటుంబ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెద్దపేట వేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా అభివృద్ధి పాటుపడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని మరోసారి కోరారు.

# పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి దారుణం

## డిప్యూటీ మేయర్లు ముద్ర, ఆర్.సి.

సూర్య - తిరుపతి నగరం

జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్‌లో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ అన్నారు, ఉగ్రవాదుల దాడిలో మృతి చెందినా వారికి నగర పాలక సంస్థ కార్యాలయం ముందు గురువారం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్లు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకుల పై దాడులు చేయడం దారుణమని అన్నారు, వసుదైక కుటుంబంగా జీవిస్తున్న భారతీయుల పై మతం పేరుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు, సుమారు 28 మందిని కాల్చి చంపడం ఎంతో బాధను కలిగించింది అన్నారు, వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవదేవుడిని ప్రార్థిస్తూ వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నరసింహ ఆచారి, నరేంద్ర, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...




# పెహల్గావ్ లో యాత్రికుల పై జరిగిన దాడి చాలా దారుణం

సూర్య - కోట




ఈ నెల 22న జమ్మూ కాశ్మీర్ లోని, పెహల్గావ్ పర్యాటక ప్రాంతంలో యాత్రికులపై జరిగిన దాడి చాలా దిగ్భ్రాంతిని గురి చేసిందని ఇలాంటి దాడులు ముందు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఎన్.బి. కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ కుమార్ పిలుపునిచ్చారు, పర్యాటక ప్రాంతంలో ప్రకృతి అందాలను తిలకిస్తూ సంతోషంగా గడుపుతున్న పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని చంపిన సందర్భంగా, ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆర్మీ మరియు నావల్ ఎన్సిసి క్యాడెట్లు, ఈ దాడిని ఖండిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల డైరెక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అమాయకులైనటువంటి ప్రజలను అత్యంత దారుణంగా చంపడం చాలా బాధాకరమని దీనిని అందరూ ఖండించాలని ఇలాంటి సంఘటనలు ముందు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఆర్మీ మరియు నేవీ ఎన్సిసి క్యాడేట్లు కొవ్వొత్తుల ర్యాలీ చేస్తూ అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విద్యానగర్ లో శాంతి ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ సి. రవీందర్ రెడ్డి ఎన్సిసి ఆర్మీ మరియు నేవీ అధికారులు లెఫ్టెంట్ జి.మాధవయ్య సబ్ లెఫ్టినెంట్ వి.మల్లికార్జునెడ్డి మరియు క్యాడేట్లు పాల్గొన్నారు...

# పర్యాటకుల పై ఉగ్ర చర్య హేయం

## -శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్

సూర్య - శ్రీకాళహస్తి టౌన్



జమ్ము కాశ్మీర్‌లోని పహల్గవ్‌లో పర్యాటకులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చంపడం హేయమైన చర్య అని శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్. కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శి హరీష్ రాయల్, అన్నారు, శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పెండ్లి మండపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పెనుముప్పుగా మారిన తీవ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు, తీవ్రవాదాన్ని అంతమొందించడానికి ప్రతి ఒక్కోరూ సమిష్టిగా పోరాడాలన్నారు, ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని మన సైనికుల ధైర్యం, ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం విశ్వాసం వ్యక్తం చేశారు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు, పాకిస్థానీలు ఇండియాలో ఎక్కడా ఉండకుండా వెళ్లిపోవాలని ఆదేశాలు ఇచ్చారన్నారు, ఉగ్ర చర్యలో మృతి చెందిన కుటుంబాలకు మనో ధైర్యం కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# హెూలీ క్రాస్ సర్కిల్లో ఒకరు మృతి



సూర్య - సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట హెూలీ క్రాస్ సర్కిల్లో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది, ఉద్యోగులను తీసుకొని అపాచీ కంపెనీకి బస్సు వెళుతుంది, ఆ బస్సు వెనకాలే కొంచెం దూరంలో అదే అపాచీ కంపెనీ ఉద్యోగి మోదుగుల పాలెంకు చెందిన సురేంద్ర బైక్ పై వెళ్తూ ఉన్నాడు. అయితే అపాచీ కంపెనీ బస్సు హెూలీ క్రాస్ సర్కిల్ వద్దకు వచ్చేసరికి సడన్ బ్రేక్ వేసింది. అదే సమయంలో కృష్ణపట్నం నుంచి వస్తున్న లారీ అదుపు తప్పి గమనించకుండా బైకును, బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అపాచీ కంపెనీ బస్సుకి, లారీకి మధ్యలో బైక్ పై వెళుతున్న అపాచీ కంపెనీ ఉద్యోగి సురేంద్ర ఇరుక్కుపోయాడు. హుటా హుటిన అక్కడ ఉన్నవారు రెండు వాహనాలను విడిచేసి అతన్ని బయటకు తీశారు, అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారి పై హెూలీ క్రాస్ సెంటర్ నుంచి అటు ఇటుగా కిలోమీటర్ వేర భారీగా వాహనాలు ఆగిపోయాయి. ట్రాఫిక్ ను పోలీసులు క్రమబద్ధీకరించారు...




# విద్యార్థిని సన్మానించిన విద్యాశాఖ అధికారి

సూర్య తడ



తడ మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బాలిక బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది 567/600 మార్కులు సంపాదించిన టీ వర్షితను తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు అభినందించి సన్మానించారు.

# బొద్దులూరు గోపికృష్ణ పార్థివ దేహానికి నివాళులు

## -మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

సూర్య - శ్రీకాళహస్ర టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్ట మాజీ కౌన్సిలర్ బొద్దులూరు ధర్మయ్య తమ్ముడైన బొద్దులూరు గోపికృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు, వారి పార్థ దేహానికి నివాళులర్పించిన మాజీ శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహ స్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు, ఈ కార్యక్రమంలో ఎంఆర్ మురళి యాదవ్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్,హెూమాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు, పటాన్ ఫరీద్, గోర, షఫీ, విజయ్ కుమార్ రెడ్డి, తీగల చిన్న, తదితరులు పాల్గొన్నారు...

# కంటి వైద్య శిబిరమునకు విశేష స్పందన

సూర్య - గుర్రంకొండ



మండల కేంద్రమైన గుర్రంకొండలో గురువారం నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరము విజయవంతమైనది. ఈ శిబిరమునకు 130 మంది హాజరై కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో 47 మందిని తదుపరి కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేసి తిరుపతికి తీసుకెళ్లారు. ఆపషన్ అనంతరం గుర్రంకొండకు చేర్చబడును. అరవింద కంటి ఆసుపత్రి తిరుపతి వారి బృందముచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక, వారి బృందం చేత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరము స్థానిక రీడో స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగినది. డాక్టర్ ప్రియాంక, అరవింద్ కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ గౌరీ శంకర్, సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.



# పహల్గాం ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య

## - ఉగ్రమూకల దుశ్చర్యను ఖండించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్

సూర్య – రాయచోటి

జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల భాస్కర్ పేర్కొన్నారు.పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని గాజుల భాస్కర్ కోరారు.

# కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా మడుపల్లి బాలకృష్ణ మూర్తి ఎన్నిక..

సూర్య– గన్నవరం :



ఉమ్మడి కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా మడుపల్లి బాలకృష్ణ మూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి రబ్బీ అసోసియేషన్ పాల అభిషేకం చేసారు. ఈ సందర్భంగా మడుపల్లి బాలకృష్ణ మాట్లాడుతూ నూతన కృష్ణాజిల్లా చైర్మన్గా నన్ను ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ రగ్బీ గ్రేడ్ ను బి కేటగిరి నుంచి ఏ కేటగిరి గా మార్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చంద్రబాబునాయుడుకి క్రీడా శాఖకు ఎన్డీఏ కూటమి అందుకు కృషి చేసిన రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు టీజీ. భరత్, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్నికైన సందర్భంగా భవిష్యత్తులో జరిగే రగ్బీ క్రీడాకారులకు అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని బాలకృష్ణమూర్తి తెలియజేసారు. ఈ కార్యవర్గంలో నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ సుధాకర్ జొన్నలగడ్డ కార్యవర్గ సభ్యులు వేమూరి వేణు పాల్గొన్నారు. 2016 నుంచి జిల్లాలో రగ్బీ క్రీడకు వెన్నుముకలాగా పని చేసిన మద్దినేని సత్యప్రసాద్ కి నూతన రబ్బీ క్రీడా విభాగం. అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రగ్బీ నూతన కమిటీ, వ్యాయామ ఉపాధ్యాలు పాల్గొగోన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును తక్షణం ఆపాలి

సూర్య ప్రతినిధి విశాఖపట్నం



స్టీల్ ప్లాంట్లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు తక్షణం ఆపాలని రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల గారికి వినతి పత్రం ద్వారా అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మికులు ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. నేడు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 1533 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరంలో విచ్చేసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం స్టీల్ కాంట్రాక్టు కార్మికుల అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు ఆమెకు తమ సమస్యను వివరిస్తూ నేడు స్టీల్ యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తున్నామని వారు తప్పించుకునే ధోరణిలో ఉన్నారని ఆమెకు వివరించారు. ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన హామీని కూడా నేడు అమలు చేయటం లేదని వారు అన్నారు. అలాగే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటికే గడచిన 8 మాసాలుగా అరకొర జీతాలతో స్టీల్ కార్మికులకు చెల్లిస్తున్నారని, అలాగే కార్మికుల సొమ్ములను పణంగా పెట్టి నేడు ఉత్పత్తి చేస్తున్నారని వారు ఆమెకు వివరించారు. ఇది అత్యంత దారుణమని అనేక పోరాటాలతో ఉద్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు వారికి అప్పజెప్పడం కోసమే ఈ చర్యలను కొనసాగిస్తుందని వారు ఆమెకు వివరించారు. కనుక ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం పై ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకునే విధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని దానికి మీ మద్దతు కావాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, జె అయోధ్య రామ్, రమణమూర్తి, కె ఎస్ ఎన్ రావు, వరసల శ్రీనివాస్ అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల ప్రతినిధులు నమ్మి రమణ, మంత్రి రవి, వంశీకృష్ణ తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్మికులు మరియు కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మెరిసిన వాణి విద్యార్థులు

సూర్య– హనుమాన్ జంక్షన్



వీరవల్లి గ్రామ ప్రముఖులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ,పిల్లా అనిత,పిల్లా రామారావు,గుండపనేని ఉమా వరప్రసాద్, కలపాల రాజాబాబు, లంక అజయ్‌లు వేర్వేరుగా అభినందన సభలు గురువారం వీరవల్లిలో నిర్వహించారు. వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతిలో షేక్ జలీల, జి.శ్రావ్యశ్రీ విజయదున్దుబి మ్రోగించి 590,,589 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమస్థానం, ద్వితీయ స్థానం సాధించారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు నందిగం రవికుమార్‌ని ముందుగా గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన వాణి విద్యానికేతన్ విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందించారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రవికుమార్ నిబద్ధతను మరియు పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులను సరైన దారిలో నడిపిస్తూ వారిని ఈ స్థాయికి చేర్చడంలో రవికుమార్ పాత్రను కొనియాడారు. వాణి విద్యానికేతన్ విద్యార్థులు సాధించిన ఈ విజయం మండలానికి గర్వకారణంగా ఉందని వారు తెలిపారు.విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖాధికారి రాం బాలా సింగ్ ప్రతేకంగా అభినందించారు.

# ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి..

సూర్య– బాపట్ల...



ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా బృందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్ర్యరేక దిగువన ఉన్న ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బృందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయ అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపేదలకు మీ వంతు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గృహ నిర్మాణాలకు మా సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్ తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని మా సంస్థ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్ తో పాటు బృందం సభ్యులు సందర్శించారు. ఆయన వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీతో వేరుశనగ, మినుము విత్తనాలు పంపిణీ

## - మండల వ్యవసాయ అధికారి రమేష్

సూర్య – లింగాల

లింగాల మండల వ్యాప్తంగా వేసవిలో బోర్ల కింద వేరుశనగ మినుము సాగు చేసే రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్– ఆయిల్ సీడ్స్ పథకం కింద 50 శాతం సబ్సిడీతో నేటి నుండి విత్తనాలకు రిజిస్ట్రేషన్లు సంబంధిత రైతు సేవా కేంద్రంలో చేసుకోవాలని లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు ఒక కేజీ పూర్తి మొత్తము 96 రూపాయలు, అందులో సబ్సిడీ 48 రూపాయలు ఫోను రైతువాట ఒక కేజీకి 48 రూపాయలు కట్టవలసి ఉంటుంది. అనగా 30 కేజీల బస్తా పూర్తి ధర 2880 రూపాయలు కాగా అందులో 1440 రూపాయలు సబ్సిడీ పోను రైతు ఒక బస్తాకు 1440 కట్టవలసి ఉంటుంది.అలాగే మినుములు పూర్తి ధర ఒక కేజీకి 140 రూపాయలు కాగా అందులో సబ్సిడీ 70 రూపాయలు ఫోను రైతు ఒక కేజీకి రూ.70 కట్టవలసి ఉంటుంది. మినుము నాలుగు కేజీల ప్యాకెట్ సబ్సిడీ పోను 280 రూపాయలురైతు కట్టవలసి ఉంటుంది. వేరుశనగ, మినుము పంటలు సాగుచేసే రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు.

# గన్నవరం అగిరిపల్లి రోడ్డులో అక్రమ ఆక్రమణలు తొలగింపు...

## ఆక్రమణలు తొలిగింపుతో విశాలమైన రోడ్లు - హర్షం వ్యక్తం చేస్తున్న గన్నవరం పట్టణం వాసులు

సూర్య–గన్నవరం :




గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆగిరిపల్లి వెళ్లే రోడ్డు ఏళ్ల తరబడి ఉన్న ఆక్రమణలను తొలిగింపు కార్యక్రమం అధికారులు గురువారం ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుండి మొదలైన ఈ ఆక్రమణ తొలగింపు కార్యక్రమం సాయంత్రం వరకు సాగింది. విడతల వారీగా తొలిగింపు జరుగుతుందని అధికారులు తెలిపారు. స్థానిక గాంధీ విగ్రహం శిథిలావస్థకు చేరడంతో నూతన




గాంధీజీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి, రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించే విధంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు మేరకు అధికారులు, పోలీసులు రంగలోకి దిగారు. నెలరోజుల ముందే అనుమతులు లేకుండా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారికి అధికారులు నోటీసులు జారీ చేశారు. కొంతమంది వ్యాపార నిర్వహకులు స్వచ్ఛందంగా షాపులను తొలగిచారు. మిగిలిన అడ్డుగా ఉన్న షాపులను, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారుల సమక్షంలో తొలగిస్తున్నారు. ఈ అక్రమ ఆక్రమణలు తొలగింపులు వల్ల సుమారు అర కిలోమీటరు బారు రోడ్డు విశాలమై విద్యుత్తు లైట్లు సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. దీనితో గన్నవరం పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేసారు.

# పది ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

సూర్య – ప్రొద్దుటూరు



2025 పదవ తరగతి ఫలితాలలో గీతాంజలి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.10వ తరగతి ఫలితాలలో మోపూరు వెంకటలావణ్య 591 మా ర్కులు సాధించారు. అ లాగే 17 మంది 500 పైబడి సాధించగా, ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల చైర్మెన్ శ్రీయా రెడ్డి తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది అభినందించారు.

# మే 10న జాతీయా లోక్ అదాలత్

సూర్య – కడప లీగల్

జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మే 10 న శనివారము జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, చైర్మన్–కం–జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నాటుసారాపై యుద్ధం

## -కొయ్యూరులో చైతన్య సదస్సు




సూర్య – హనుమాన్ జంక్షన్

ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో నవోదయం 2.0 లో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు. సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన, నాటు సారాయి వలన కలిగే అనర్థాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మటం, చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ,గ్రామ ప్రముఖులు కొల్లి లక్ష్మి నారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కొయ్యూరు గ్రామ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి,ఆరోగ్య శాఖ సిబ్బంది, గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ,ఎస్సై సి హెచ్ అల్లూరయ్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

## -సులబ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు..

సూర్య ప్రతినిధి బాపట్ల..



మార్టూరు పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని నూతన సులబ్ కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు. కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాలను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని, దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందన్నారు.రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చంద్రబాబు పనులను ప్రారంభిస్తే ఆ పనులు అన్నిటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పర్చూరు నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపి దేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇటీవల ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా వరాల జల్లు కురిపించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై పూర్తి అవగాహన స్పష్టత ఉందన్నారు. రాబోయే ఆ నాలుగేళ్లలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మార్టూరు పట్టణంలో ప్రజలకు ఉపయోగపడేలా సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంట్ కు రూ 2 లక్షల విరాళంను ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.

# సమాధుల దొడ్డెను చెరువులుగా తవ్వేస్తున్నారు ఆపండి మహాప్రభూ!

సూర్య–కృత్తివెన్ను



కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామపంచాయతీ నిడమర్రు దళితవాడకు చెందిన స్మశాన వాటికను చెరువులుగా మారుతున్న వైనం నిడమర్రు దళిత వాడకు చెందిన స్మశాన వాటికలో కిరణ్ రాజు అనే లీజుదారుడు చెరువుగా మార్చేస్తున్నాడు అదేమని ప్రశ్నించగా మీ పెద్దలు మాకు అప్పజెప్పిన భూమి... ఇది స్మశాన వాటిక కాదు లీజుగా మాకిచ్చిన భూమి అంటూ దబాయింపు కబుర్లు చెప్పారు దీనిపై స్థానిక యువకులు కృత్తివెన్ను తాసిల్దార్ వారికి రిపోర్ట్ చేసారు. మా పూర్వీకుల నుంచి ఉంటున్నటువంటి. భూమిని ఈ భూబకాసురులు చెరువులుగా మారుస్తున్నారు భూబకాసురుల నుండి మా స్మశానాన్ని కాపాడండి అంటూ వారు ఫిర్యాదులో పేర్కొన్నారు

# రాత్రిపగలు తేడాలేకుండా మంత్రి ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు

సూర్య – రాయచోటి



రాష్ట్ర రవాణా,క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కాగా రాత్రి 8:30 గంటల సమయం అవుతున్నప్పటికీ ప్రజలు మంత్రిని కలిసేందుకు విశేష సంఖ్యలో హాజరవుతున్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తిరుపతి జిల్లా పర్యటన ముగించుకొని అనంతరం స్టేట్ గెస్ట్ హౌస్ లో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 4:00 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమానికి వస్తున్నప్పటికీ మంత్రి ఏ మాత్రం విసిగించుకోకుండా వారి సమస్యలు పరిష్కరించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పది ఫలితాలలో చల్లపల్లి విద్యార్థుల ప్రభంజనం

సూర్య – జమ్మలమడుగు



2025 పదవ తరగతి ఫలితాలలో చల్లపల్లి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 10వ తరగతి ఫలితాలలో కె. సుజినీత 591 మార్కులు సాధించారు. సి. శ్రీలక్షిణి 591,అలాగే 500 పైబడి 48మంది సాధించగా, ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల చైర్మెన్ తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

## - మన్నూరు శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరలో యల్లటూరు శ్రీనివాస

సూర్య - రాజంపేట రూరల్

రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నూరు లో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామస్తులు నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ జాతరకు గ్రామస్తులు, కార్యనిర్వాహకుల ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యల్లటూరు శ్రీనివాస రాజు కు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ మీఅందరితో కలిసి జాతర జరుపుకోవడం, అమ్మవారిని దర్శించుకోవడం, చాలా సంతోషంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు రాజంపేట ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించానని తెలిపారు. తదుపరి రాజంపేట పట్టణ జనసేన నాయకులు మామిళ్ల రవి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, ఎన్డీఏ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంది

## -కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

సూర్య - మచిలీపట్నం




కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవల శాఖామంత్రి మరియు కృష్ణ జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జి మంత్రి గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇన్చార్జి మంత్రి వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, జల వనరుల శాఖ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. ముందుగా పెహల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో, అన్ని శాఖల్లో ముందంజలో ఉందన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం అన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయమన్నారు. వేసవి లో గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పంటల బీమా పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అధికారులు, సిబ్బంది రైతులకు పంటల బీమా పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులకు తెలియపరచకుండా గ్రామ సభలు నిర్వహించటం మంచి పద్ధతి కాదని, ప్రోటోకాల్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అభివృద్ధిలో నెంబర్ వన్ గా కృష్ణ జిల్లా నిలవటంపై మరోసారి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేసి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. ధాన్యం సేకరించే సమయంలో ఇబ్బందులు ఉన్నాయని పరిష్కార మార్గంగా ప్రతి మిల్లులో డ్రైయర్ ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. యంత్ర సేవలో భాగంగా డ్రైయర్ లను రైతులకు సబ్సిడీపై అందించాలని మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంత రైతాంగం లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కోసం వర్క్ షాప్లు ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, సి పి ఓ గణేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమను ఆదుకోండి

## - మంత్రి కొల్లు రవీంద్రతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

సూర్య - బాపట్ల...



ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తుందని, గ్రానైట్ పరిశ్రమ తీవ్ర సంక్షోభానికి గురైందని గ్రానైట్ పరిశ్రమకు అండగా నిలిచి ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో గ్రానైట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు భూగర్భగనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు వినతిపత్రం అందజేశారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరితో కలిసి నేతలు గ్రానైట్ సమస్యలపై చర్చించారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో మంత్రి దృష్టికి తీసుకొచ్చిన అంశాలు ఇలా... ఉమ్మడి ప్రకాశం జిల్లా లో ఉన్న సమయంలో స్లాబు సిస్టం ప్రారంభ సమయంలో కలర్ గ్రానైట్ కి 22 క్యూబిక్ మీటర్స్ కు రాయల్టీ గెలాక్సీ సమానంగా రూ.27,000/-లు నిర్ణయించి వసూలు చేస్తున్నారు. కానీ రాష్ట్రమంతా కలర్ గ్రానైటికి రూ.22,000/-లు వసూలు చేస్తున్నారు. మా బాపట్ల జిల్లా గ్రానైట్ పరిశ్రమల వారికి 22 మీటర్లకు రూ.22,000/-లు వసూలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేసి మా పరిశ్రమను ఆదుకోవాలన్నారు. గ్రానైట్ పలకలు విక్రయించే సమయంలో గ్రానైట్ పలకల కొలతలు వేసే క్రమం నందు పొడవు నందు 6 మరియు వెడల్పు నందు 3 అంగుళాల చొప్పున అలవెన్సు (భత్యము) ఇచ్చుట ఆనవాయితీ. మేము గ్రానైట్ పలకల రవాణా చేసే సమయంలో ఈ అలవెన్సును కూడా డిపార్ట్మెంట్ వారు పరిగణనలోకి తీసుకొని భారీగా అపరాధ రుసుములు వేస్తున్నారు. కావున టన్నుకు 140 లేక 150 అడుగులు వస్తుంది. వీటిలో ఏదో ఒక విధముగా డిపార్టుమెంటు వారికి తగు ఉత్తర్వులు ఇప్పించి మా ఇబ్బందులు తొలగించాలన్నారు. ప్రస్తుతము స్లాబు సిస్టం నందు మేము రాయల్టీ చెల్లించిన తరువాత ఆ నెల చివరి వరకు మాత్రమే బ్లాకులు రవాణా చేసుకొనుటకు మాకు గడువు వున్నది. ఒక్కొక్కసారి వాతావరణము వల్ల కానీ లారీలు కొరత వల్ల కానీ నిర్ణయించిన గడువులో మేము బ్లాకులు రవాణా చేసుకోపోవటం వలన రాయల్టీ వ్యర్థమగుచున్నది. కావున బ్లాకులు రవాణా చేసుకొను గడువు కనీసం 3 నెలలుగా పొడిగించాలన్నారు. గత 10 సం?ల నుండి గ్రానైట్ పరిశ్రమ బాగా అభివృద్ధి చెంది పరిశ్రమలు బాగా ఏర్పడ్డాయి. మరియు నూతన మల్టీ కటర్స్ వచ్చి ఉన్నవి. గతంలో ఒక క్యూబిక్ మీటరుకు 350 చ.అడుగులు ఇచ్చియున్నారు. ఈ కొత్త మల్టీ కటర్ల వలన అది సుమారుగా 450 చ.అడుగులకి పెరిగినది. కావున మేము రవాణా చేసుకునే ముడిరాళ్ళకు ఈ అదనపు చ.అడుగులకు పరిమితులతో సంబంధం లేకుండా ఏఎంఆర్ ద్వారా గానీ, లేక ఇతర విధానం ద్వారా గానీ రవాణా చేసుకొనేందుకు అనుమతులు ఇప్పించాలన్నారు.. శ్లాబు సిస్టం నందు మేము క్వారీ నుంచి వినియోగించుకునే రాయి కొలతలు నిబంధనలు లేకుండా అన్ని సైజుల రాళ్ళకు పర్మిట్లకు అనుమతించాలన్నారు. నిర్దేశించిన పర్మిట్లు వినియోగించుకున్న తరువాత మాకు అవసరమైన పర్మిట్లు శ్లాబు సిస్టం ధర ప్రకారంగా అదనంగా ఇప్పించినట్లయితే తద్వారా ప్రభుత్వమునకు అదనపు ఆదాయం లభించగలదు. మరియు పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# ఫార్మసీ కళాశాల నిర్మాణాలను పరిశీలించిన కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాంజీ

సూర్య-మచిలీపట్నం.



మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణం లో పది కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫార్మసీ కళాశాల నూతన భవనం ను ఉపకులపతి ఆచార్య కూన రాంజీ గురువారం పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ.... ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా భవనాన్ని నిర్మించాలని సూచనలు చేశారు. నిర్మాణాలను త్వరితగతిన తగు నాణ్యతతో నిర్మించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె రాంజీ కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఇంజనీరింగ్ సిబ్బందితో, ఫార్మసీ కళాశాల ఆధ్యాపకులతో చర్చించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)

## ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వేత్తలు గుర్తింపు : కలెక్టర్ పి ప్రశాంతి

సూర్య-రాజమహేంద్రవరం




ప్రతి ఒక్క ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రూపుదిద్దుకోవాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన, అందుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అండ్ స్పోక్స్ విధానం కార్యాచరణ లోనికి తీసుకుని రావడం కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, గ్రీన్ కోర్, ఓ ఎన్ జీ సీ, గెయిల్, ఇతర ఇన్నోవేటివ్ ఏజెన్సీస్, ఎన్ ఐ టీఐ, జేఎన్టీయూ ఎక్సపర్ట్ టీమ్స్, పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ, ఇతర సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం " కార్యాచరణ లక్ష్యంగా" గుర్తించిన వ్యక్తులకు పరిజ్ఞానాన్ని అందించే క్రమంలో, ఆలోచనల నుండి నూతన ఆవిష్కరణలు చేపట్టేల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతలో మార్గదర్శకులను అనుసరించి, పారిశ్రామిక ప్రగతి, తద్వారా ఒక శక్తివంతమైన స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అడుగులు వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, ఎన్టీఆర్, తిరుపతి, అనంతపురం జిల్లాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ ఎమ్ సి కమిషనర్ ఆధ్వర్యంలో రెండు ఎకరాల స్థలం గుర్తించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్టీఐహెచ్ కమిటీలో "గ్రీన్ కో" నేతృత్వంలో వ్యవస్థీకరణ ప్రక్రియ పని చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. యువతను, ఆసక్తి ఉన్న రంగాల్లోని వ్యక్తులకు సరైన దిశా నిర్దేశం చేయడం, వారికి తగిన నాలెడ్జి అందించాలని కోరారు. బోర్డ్ కమిటీ గవర్నింగ్ వ్యవస్థ కు గ్రీన్ కో ముఖ్య కార్యనిర్వహణ అధికారి/ ప్రమోటర్గా వ్యవహరిస్తారని, సహ ఎగ్జిక్యూటివ్ విధానంలో సహ ప్రమోటర్గా ఓ ఎన్ జీ సీ, గెయిల్, అవంతి ఆక్వా, ఎక్సపర్ట్ టీమ్ సభ్యులుగా ఎన్ ఐ టీ, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, వ్యవహరిస్తారని తెలిపారు. జాతీయ మరియు ప్రపంచ ఉత్తమ పద్ధతులను ఉపయోగిస్తూ స్థానికం గా ఉన్న అవకాశాలు . దాని ప్రగతిశీల దృక్పథంతో, వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందుకు సంబంధించి జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి గోపాలకృష్ణ, ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి రవి కిరణ్ శాస్త్రి, గ్రీన్ కో సీఈవో పి రాంబాబు, ఐ టి ఈ అండ్ సి - ఓ ఎస్ డి ఆర్ . దీప్తి , గెయిల్ అధికారి డి. ప్రభాకర్, ఓ ఎన్ జీ సీ అధికారి ప్రతినిధి జి . శ్రీనివాస్ , జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనిధర్ రామన్ , డిఆర్డిఏ, మూర్తి ఆర్ఎంసి వి కొండల రావు, , మెప్మా శ్రీదేవి , పరిశ్రమల తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరణించిన పెన్షన్ దారులకు భాగస్వామికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు - కలెక్టర్ పి ప్రశాంతి

సూర్య -రాజమహేంద్రవరం



మరణించిన పెన్షన్దార్ల జీవిత భాగస్వామి లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల వివరాలు, పెన్షన్దార్ల మరణ ధృవీకరణ పత్రాన్ని అప్లోడ్ చేసేందుకు పోర్టల్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ఇటీవల అమరావతి లో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా నవంబర్ తర్వాత మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ నెల కంటే ముందు మరణించిన వారి పెన్షనర్ల జీవిత భాగస్వామి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ప్రతి వారం నిర్వహించే పిజి ఆర్ఎస్ లో వితంతు, జీవిత భాగస్వామి పెన్షన్ కోసం అర్జీలు స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అర్హత కలిగిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వారికి సమీపంలో ఉన్న సచివాలయం సిబ్బంది సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం 1.12.2023 నుంచి 31.10.2024 మధ్య మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వివరాలు అప్లోడ్ చేయడం కోసం పోర్టల్ అందుబాటులో ఉంచినట్లు తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమీపంలోని సచివాలయం సిబ్బంది ద్వారా దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. పి జి ఆర్ ఎస్, ఇతర విధానాలలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి ఆయా అర్జీదారుల ద్వారా దరఖాస్తు చేసుకునేలాగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా మరణ పింఛను దారుల వివరాలు 01.12.2023 నుండి 31.10.2024 వరకు అనపర్తి 156., బిక్కవోలు 165 , చాగల్లు 152, దేవరపల్లి 163 , గోకవరం 154, గోపాలపురం 165, కడియం 157 , కోరుకొండ 217 , కొవ్వూరు 127 , కొవ్వూరు అర్బన్ 42 , నల్లజర్ల 176 , నిడదవోలు 142 , నిడదవోలు (పట్టణ) 60 , పెరవలి151 , రాజమండ్రి అర్బన్ 303, రాజమండ్రి రూరల్ 234, రాజానగరం 241, రంగంపేట 158, సీతానగరం 173, తాళ్లపూడి 106, ఉండ్రాజవరం 166.

# అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

## -నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య

సూర్య - తిరుపతి నగరం



తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పిలుపునిచ్చారు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించాలని, వాటి వివరాలు అందుబాటులో ఉంచాలని అన్నారు, ప్రతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు, బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు, అందరూ కలసికట్టుగా పని చేసి పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు సహకరించాలని పిలుపు నిచ్చారు, ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు...

# పహల్గమా ఉగ్ర దాడిలో ప్రాణాలు వదిలిన భారతీయులకు అశ్రునివాలు

సూర్య - శ్రీకాళహస్తి టౌన్




పట్టణంలో నందు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మూ, కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు మరియు భద్రతా సిబ్బంది అమరులయ్యారు, వారికి కొవ్వొత్తులతో నివాళులు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు, గాయపడిన వారికి త్వరితగతిన ఆరోగ్యవంతులవ్వాలని ఆకాంక్షించారు, దేశ భద్రత కోసం పని చేసే వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, ఇలాంటి దుశ్చర్యలు దేశాన్ని కుదిపేయలేవని, మన సైనికుల ధైర్యం మరియు ప్రజల ఐక్యత వాటికి బలమైన సమాధానం ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు...

# ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళి

సూర్య - సుండుపల్లి



పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 29 మంది అమాయక హిందువులకు అశ్రునివాళ్లు అర్పిస్తూ నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రదాడిలో అమాయక ప్రజల ను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గమని మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు వారి కుటుంబాలకు సంతాపం తెలియజేశారు ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ ఉగ్రవాదుల పీకకోసిన చర్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులతోపాటు స్వచ్ఛంద సంస్థలు మేధావులు మైనార్టీ నాయకులు లు ప్రజలు పాల్గొన్నారు.



## పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాధినిరోధక టీకాలు

సూర్య – కడప అర్బన్

పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాధినిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు ప్రారంభించారు . గురువారం జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాధాకృష్ణ నగర్, పాత రిమ్స్ లో 125 మందికి గాను 115 మందికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు హజ్ యాత్రికులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. టీకాలు వేయించుకొని హజ్ యాత్రికులకు మరల ఈనెల 28 న వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డి.ఎల్.ఏ.టి.ఓ. డాక్టర్ రవిబాబు, యుపిహెచ్ సి నోడల్ అధికారి డాక్టర్ ఉబేదుల్లా, యుపిహెచ్ సి వైద్యాధి కారులు డాక్టర్ సుమధుర డాక్టర్ రోషన్ జమీర్, డాక్టర్ రియాజ్ అహ్మద్, డాక్టర్ సుభాని, డాక్టర్ సౌమ్య పీడియాట్రిషన్, డాక్టర్ సూర్యప్రకాశ్ రెడ్డి జనరల్ ఫిజీషియన్, ఎంపిహెచ్ఈఓ రాధాకృష్ణ, సిహెచ్ఓముని రెడ్డి, ఎంపిహెచ్ఎస్ రాఘవేంద్ర, హెల్త్ఎడ్యుకేటర్ కుమారి సూపర్వైజర్ మహబూబ్ బాషా, ఏ.ఎన్.ఎం. లు ఆశా లు పాల్గొన్నారు.

# జిల్లాలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- రెండు రోజుల్లో రికార్డులు లేని 108 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు స్వాధీనం
- రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్
- అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

సూర్య – కడప క్రైం

జిల్లా ఎస్పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుఝామున జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీల్లో రికార్డులు లేని 51 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు వాహనం స్వాధీనం చేసుకున్నారు. బుధ, గురువారాల్లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లలో రికార్డులు లేని మొత్తం 108 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్థులు, అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల సమాచారాన్ని డయల్ 100 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. ముద్దనూరు పి.ఎస్ పరిధిలోని ఎల్.ఎం కాంపౌండ్, ఎస్.వి గిరి కాలనీలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్‌లో రికార్డులు లేని 34 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముద్దనూరు సి.ఐ కె.దస్తగిరి, ఎర్రగుంట్ల సి.ఐ పి.నరేష్ బాబు, కొండాపురం సి.ఐ ఎస్.మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు. కడప టూ టౌన్ పి.ఎస్ పరిధిలోని బిస్మిల్లా నగర్ లో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కడప టూ టౌన్ సి.ఐ బి.నాగార్జున,ఎస్.ఐ లు హుస్సేన్, సిద్దయ్య, చిన్నచౌక్ ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. పెండ్లిమర్రి పి.ఎస్ పరిధిలోని నందిమండలం గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్ లో రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, వల్లూరు పరిధిలోని తోల్లగంగన పల్లి గ్రామంలో 3 ద్విచక్ర వాహనాలు 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. కడప రూరల్ సి.ఐ సి.దొర, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు. ఖాజీపేట పి.ఎస్ పరిధిలోని నాగసానిపల్లిలో రికార్డులు లేని 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.మైదుకూరు రూరల్ సి.ఐ జె.శివశంకర్, ఎన్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నగరిగుట్టలో పోలీసు, ఎక్సయిజ్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో ఏ.ఈ.ఎస్ బి.వినోద్ కుమార్ నాయక్, పులివెందుల అర్బన్ ఎస్.ఐ నారాయణ, పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి – దార్ల రాజశేఖర్!

సూర్యప్రతిని–రైల్వే కోడూరు

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని దార్ల రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు. నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటించారు, కానీ మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి ఆ హామీ అమలు కాలేదని, తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని, మోడీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థులు, యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు.దేశంలో ఎన్నికల సంస్కరణలు జరగాలని, సామాజిక న్యాయం కొరకు ఉద్యమించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి,అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరుకానున్నట్లు,ఈ మహాసభల్లో ఆయా రాష్ట్రాలలో యువజన రంగం పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాలపై నిర్దిష్టమైన చర్చలు ఉంటాయని, అనంతరం తీర్మానాల ద్వారా భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య మండల నాయకులు రవి, కిషోర్, గోపి, రమణ, చరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో లింగాల విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన







సూర్య – లింగాల

తాజాగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో లింగాల మండలపరిధిలోని వివిధ హైస్కూళ్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి విజయాలు నమోదు చేశారని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య పేర్కొన్నారు. లింగాల మండలవ్యాప్తంగా ఇప్పట్ల ప్రతిభ పాఠశాలతో కలుపుకొని మొత్తం ఏడు హైస్కూళ్లలో 288 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, వారిలో 237 మంది విద్యార్థులు పాసై, 82 శాతం ఉత్తీర్ణత సాధించారని, వెలిదండ్ల హైస్కూల్‌కు చెందిన అరుణ్ కుమార్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం సాధించగా, పెద్దకుడాల హైస్కూల్‌కు చెందిన సుందరేశ్వర్ 579 మార్కులతో ద్వితీయ స్థానం,అదేవిధంగా పార్నపల్లె హైస్కూల్‌కు చెందిన సిరి అనే విద్యార్థిని 575 మార్కులతో తృతీయ స్థానం సాధించి మండలటాపర్స్‌గా నిలిచారు. లింగాలమండలంలో వివిధ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా, విద్యార్థులకు, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, పిల్లలను బాగా చదివించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు లింగాల మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసుల రెడ్డి, రామకృష్ణయ్య పేర్కొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల కార్డన్ సెర్చ్

- రాయచోటి, మదనపల్లి, రాజంపేట సబ్ డివిజన్ల పరిధిలో పోలీసు అధికారుల తనిఖీలు
- 10 మోటారు సైకిల్స్,12 లీటర్ల మద్యం స్వాధీనం – అదనపు ఎస్పీ వెంకటాద్రి

సూర్య క్రైమ్ – రాయచోటి

అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్, కోయ ప్రవీణ్ సూచనల మేరకు, జిల్లా ఇన్ ఛార్జి ఎస్పి ఇ.జి. అశోక్ కుమార్ దిశ–నిర్దేశం మేరకు, జిల్లా అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి పర్యవేక్షణలో, రాయచోటి, మదనపల్లి, రాజంపేట సబ్ డివిజన్ల పరిధిలో గురువారం పోలీసు అధికారులు వారి సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 10 మోటారు సైకిల్స్,12 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై 27 కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రజలకు అంతరాయం కలిగించిన 7 ప్రదేశాలలో కేసులు నమోదు. ఇప్పటికి 9 చోట్ల నాకాబంది నిర్వహించడం జరిగింది. సరైన పత్రాలు లేని వాహనాలపై ఈ చలనాలు నమోదు చేసి 1 లక్షా 9 వేల తొమ్మిది వందల 75 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేశారు. గంజాయి, ఇతర మత్తు పధార్థాల విక్రయాలు, వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్, డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి తరచుగా.. కార్డన్ సెర్చ్ నిర్వహించడంతోపాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలియజేశారు.



**నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలు.**

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజా జీవనానికి ఇబ్బంది కలగకుండా, అన్నమయ్య పోలీసులు నేరాలు కట్టడికి చర్యలు చేపడుతున్నారు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, పేకాట జరిగే స్థావరాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/ నిషేధిత ప్రాంతాలను, నాటు సారా కాస్తున్న ప్రదేశాలను, తోటలు, వాగులు, వంకలు గుట్టలు, కొండలు, కోనలు, అటవీ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్లను పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్య కూడళ్లు, ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్ ను ఉపయోగిస్తున్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో వివిధ ప్రదేశాలను జల్లెడ పడుతున్నారు.వేసవికాలంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉంది. మీ విలువైన వస్తువుల భద్రత కోసం ఈ క్రింద తెలిపిన కొన్ని సూచనలు పాటించాలని పోలీసు అధికారులు తెలిపారు. అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను నివారించవచ్చని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100/112 నెంబర్లకు గానీ, లేదా మీ స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు.చైన్ స్నాచింగ్ జరిగినప్పుడు బాధితులు ఎంతో ఆందోళనలో, భయంతో ఉంటారు, ఇరుగు పొరుగు వారు అలస్యం చేయకుండా వెంటనే గమనించి 100/112 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్లకు ఫోన్ చేసి తెలియజేయాలని, వెంటనే సమాచారం ఇవ్వడం వల్ల నేరస్థులను పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ప్రజలకు పోలీసులు సూచించారు.

## దేశ సంస్కృతిని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతోంది

సూర్య – కడప అర్బన్

దేశ సంస్కృతిని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతోందని విశ్వహిందూ పరిషత్ జేఏస్ కమిటీ పేర్కొంది. గురువారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూజమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో చనిపోయిన కుటుంబాలకు క్యాండిల్ ర్యాలీ ద్వారా సంఘీభావం తెలిపారు. ప్రపంచంలోనే భారతీయ సంస్కృతిని ఎంత గొప్పగానో ఉన్నాయని ఇదివరకే ప్రపంచ దేశాలు తెలుపుతున్నాయని, పంచభూతాలను మనం భూమిని భూమాతా అని, నీటిని గంగాజలమని అగ్నిని ఆకాశాన్ని ఇలా ప్రతి వాటిలోనూ మనము దేవతలుగా పూజిస్తామని తెలిపారు . అలాగే స్త్రీని ఒక దేవతగా పూజిస్తాం ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు నిలబై ఉంటారని హిందూ సమాజం నమ్ముతుందన్నారు. అలాంటి పుణ్యభూమిలో ఉన్న మనం ముష్కరులు ఉగ్రవాదులు దేశాన్ని ఎలా విచ్ఛిన్నం చేయాలి ఎలా సంస్కృతిని నాశనం చేయాలి అనే విధానాన్ని కంకణం కట్టుకొని నిన్న జరిగిన జమ్మూ కాశ్మీర్ లోని ఉగ్రవాద చర్యలను బట్టి అర్థమవుతుందని తెలిపారు. ఉగ్రవాదులు కేవలం హిందూ సామాజిక వర్గానికి చెందిన పురుషులను అందులోనూ అంగాన్ని చూసి వారు సున్ని చేసుకొని ఉంటే ముస్లింలని లేకుంటే హిందువులని పరిశీలన చేసుకొని తలపై గన్ను పెట్టి అత్యంత పాశవికంగా తల్లి బిడ్డ భార్య ఇలా తేడా లేకుండా కళ్ళ ముందరిని ఉగ్రవాదులు భారతీయ ఆర్మీ డ్రస్సును ధరించుకొని ఎంతో అందమైన జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాన్ ప్రాంతంలో విహారయాత్ర చేస్తున్న ఇండియన్ యాత్రికులను ఒక విదేశీయాత్రికుని కాల్చి చంపడం అనేది అత్యంత బాధాకరమై విషయమన్నారు.ఏ గ్రంథము ప్రజలను చంపమని చెప్పలేదు అలా చెప్పి ఉంటే ఇప్పటికే సమాజంలో ఏ మనిషి నిలబడే వాడు కాదన్నారు. ముష్కర్లకు అర్థమయ్యే విధంగా కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్లో చనిపోయిన మృతులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ విశ్వహిందు పరిషత్ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సమావేశంలో చెన్నకేశవరెడ్డి శ్రీధర్ స్వామి తిరువనంత సరస్వతి భాస్కర్ వర్మ మిస్టర్ వి విద్యాసంస్థ రామ్ మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎంఈ ల సాధికారతతోనే రాష్ట్ర సాధికారిక సాధ్యం!

### – రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్, రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సూర్య బ్యూరో– కడప

సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. రాష్ట్ర సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్ రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాలులో.. జిల్లాలో ఎంఎస్ఎంఈ, సెర్ప్ కార్యకలాపాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్ లు, కడప, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, సీ.ఆదినారాయణ రెడ్డి, జేసి అదితిసింగ్‌లతో కలిసి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. ఎంపవర్మెంట్, రిలేషన్స్ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం, పెట్టుబడి సాయం అందిస్తోందన్నారు. దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే.. భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని.. ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఎదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. రాబోయో రోజుల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం.. ఒక నూతన పారిశ్రామిక వేత్తగా రాణించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. పిఎమ్ఈజిపి, పిఎమ్ విశ్వకర్మ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్ షిప్ ను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఎపి ఎంఎస్ఎంఈ డెవెలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా రాంప్ ప్రోగ్రాం లాంచ్ చేశారు. జిల్లా నుండి ఎలెక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్స్, బెరైటీస్, బేరియం క్లోరైడ్ వంటి ఉత్పత్తులు అధికంగా మేజర్ ఎగుమతులు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ ల అభివృద్ధి కోసం ఐపీఆర్ ట్రైనింగ్, జెడ్ సర్టిఫికేషన్, వెండర్ డెవెలప్మెంట్ ప్రోగ్రాం వంటి ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ఎంటర్ప్రెన్యూర్లకు ప్రోత్సాహాన్ని కల్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త తయారు కావలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అని... ఆ దిశగా మహిళలను యువతను జిల్లా అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని మహిళా పొదుపు సంఘాలను ఈ–కామర్స్ బిజినెస్ వైపు అడుగులు వేయించి.. ప్రపంచ గుర్తింపుతో పాటు.. సంపూర్ణ సాధికారిత సాధించేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.




## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

### – అంబేద్కర్ సర్కిల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సిపిఎం

సూర్య – కడప రూరల్

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ తెలిపారు. గురువారం సాయంత్రం కడప అంబేద్కర్ సర్కిల్ లో హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు, కాలక్షేపాన్ని వదిలేసి భారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షత్రగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, కే శ్రీనివాసుల రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివకుమార్, కుమారస్వామి రెడ్డి, విజయ్, నరసింహ, గోవిందు, రవి, జార్జి, అజయ్ రాహుల్, ఉదయ్, శ్రీను, సురేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.



# పేదలంటే ప్రాణం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం కేరాఫ్ మండిపల్లి

## - పేద కుటుంబానికి కొండంత భరోసానిచ్చిన మంత్రి

సూర్య - గాలివీడు

ఇటీవల తండ్రి మరణించడంతో ఓ పేద కుటుంబం ఏమి చేయలేని పరిస్థితులలో సతమతమవుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి ఆ కుటుంబ సమస్య వచ్చింది. దీంతో మంత్రి ఇద్దరి విద్యార్థినుల సమస్య విని చలించి పోయారు. మానవతా దృక్పధం, పెద్ద మనస్సుతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకోచ్చారు. గాలివీడు మండలం, శ్రీనివాసపురం, నూలివీడు గ్రామానికి చెందిన శిరీష, ఉమాదేవి తండ్రి మరణించడంతో చదువు మానేయాలని నిర్ణయించుకున్నారు. గురువారం గాలివీడు మండల పర్యటనలో భాగంగా మంత్రివర్యులకు శిరీష, ఉమాదేవి తమ సమస్యను తెలుపుగా వెంటనే స్పందించిన మంత్రి ఇద్దరి విద్యార్థినుల చదువు పూర్తి బాధ్యతలు తానే చూసుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.దీంతో ఆ ఇద్దరు విద్యార్థులు మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలంటే ప్రేమ....! ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం కేరాఫ్ మండిపల్లి అని నూలివీడు గ్రామ ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు.



# శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి మంత్రి ప్రత్యేక చర్యలు

## -స్వయంగా బిందెకి నీళ్లు పట్టి మహిళలకు అందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

సూర్య - రామాపురం



రామాపురం మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, శుద్ధమల గ్రామం, ఓబుల్ రెడ్డిగారిపల్లెలో రూ.20 లక్షలతో త్రాగునీటి బోరు, పైప్ లైన్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో రామాపురం మండలంలో ప్రజలు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాతఎన్నడు లేని విధంగా మండలంలోని ప్రతి గ్రామానికి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపెట్టామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య పరిష్కారానికి మంత్రి కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ఓబుల్ రెడ్డిగారిపల్లె గ్రామానికి బోర్ తో పాటు 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ తో నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రతి గ్రామాన్ని గుర్తించి నీటి సమస్య పరిష్కరించాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 230 బోర్డులు వేశామన్నారు. రానున్న రోజులలో మరిన్ని బోర్లు వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం నీటి సౌలభ్యం లేని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఓబుల్ రెడ్డి గారిపల్లెలో స్కీమ్ బోర్డు ప్రారంభించిన మంత్రి సమీపంలోని కుళాయి వద్ద కొల్లాయిని ఓపెన్ చేసి మహిళలకు బిందెలతో నీళ్లు పట్టించారు. దీంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రికి ఓబుల్ రెడ్డి పల్లె ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు.

# పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి

- క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి

సూర్య క్రైమ్ - రాయచోటి



పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి అధికారులకు సూచించారు. గురువారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలో నెలవారీ "నేర సమీక్షా" మదనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో మదనపల్లె డిఎస్పీ ఎస్.మహేంద్ర, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# కోసలనగరం సొసైటీ బ్యాంకు ను జోబు సంస్థగా మార్చుకున్న ఆ అధికారి

- ప్రతి పనికి ఓ రేటు - చేతులు తడిపితేనే పని
- రైతులని విస్మరిస్తూ కాళ్లరిగేలా తిప్పుతున్న అధికారికి

సిరియా - విజయపురం



రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సొసైటీ లో రైతులని విస్మరించి ఇష్టారాజ్యంగా తన జోబు సంస్థగా అక్కడ పనిచేసే అధికారి వ్యవహరిస్తూ ప్రతి పనికి ఓ రేటు పెట్టుకొని రైతులను బ్యాంకు చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. వివరాలలోకి వెళితే ఆ అధికారి సొసైటీ బ్యాంకు నిధులను సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ అధికారికి కావాల్సిన అర్హతలు లేకపోయినా దొడ్డి దారిన ఇన్ ఛార్జిగా నియామకం చేయించుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. సొసైటీ బ్యాంకు నుంచి రుణాలు,సబ్సిడీ లు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కావాలన్నా, ఒక రేటు పెట్టుకొని రూ వెయ్యి పైబడి చేతులు తడిపితే తప్ప రైతులకు సర్టిఫికెట్ ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. తగినంత విద్యార్హత లేకపోయినా, విజయపురం మండలం, కోసల నగరం సొసైటీ బ్యాంక్ ఇన్ ఛార్జి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి స్వలాభమే పరమావధిగా పనిచేస్తూ సొంత అవసరాలకు సొసైటీ బ్యాంకు నిధులను వాడుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నట్లు తెలిసింది. తన కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో రైతులకు రావాల్సిన లోన్లను వారికి ఇప్పించి, ఆ డబ్బుతో బంగారం కొని, మళ్లీ అదే బ్యాంకు లో బంగారం మీద రుణం ఇప్పించి ఆ డబ్బుతో జేబులు నింపుకున్నట్లు తెలిసింది. రైతులకు కనీస గౌరవం లేకుండా, మానవత్వం కూడా లేకుండా,అసభ్యకర పదజాలంతో దూషిస్తూ రైతులకు రావలసిన నిధులను స్వాహా చేస్తున్నట్లు తెలిసింది. ఎవరైనా ఇదేమిటని ప్రశ్నిస్తే వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తూ, ఎటువంటి రుణాలు రాకుండా అడ్డు పడుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిసింది.రైతులు జిల్లా అధికారులకు విన్నవించుకున్న కూడా, పట్టించుకోలేదని వాపోతున్నారు. సొసైటీ బ్యాంకు నిధులను తింటూ, రైతులకు అన్యాయం చేస్తున్న విజయపురం మండలం, కోసల నగరం సొసైటీ బ్యాంకు అధికారి పై విచారణ జరిపి, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు రావాల్సిన నిధులను వారికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.పలు సొసైటీ బ్యాంకులలో ఇదే తంతు కొనసాగుతున్నట్లు వినికిడి.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

## విభిన్న ప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం- రాష్ట మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్

సూర్య - రాయచోటి



విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని,విభిన్న ప్రతిభావంతులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ లు పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ లో మంత్రి, జిల్లా కలెక్టర్ తో కలిసి విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ తదితర పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ వంటి పరికరాలను వారికి అందజేశామన్నారు. ఈ పరికరాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజులలో అర్హత ఉన్న వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదని వీరిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేకత, నైపుణ్యం ఉంటుందని, విభిన్న ప్రతిభావంతులలో ఎంతో నైపుణ్యం గలవారు ఉన్నారన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో జీవించుటకు విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం అడ్డుకాదని పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఇది విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రభుత్వ పథకాలన్నీ విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఆపన్నహస్తం అందిస్తున్న జిన్నా సేవా సంస్థ

## - సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్న జిన్నా బ్రదర్స్

సూర్య బ్యూరో - రాయచోటి



జిన్నా బ్రదర్స్ కోటీశ్వరులు కాదు, బడా వ్యాపారాలు లేవు, పారిశ్రామికవేత్తలు కాదు రాజకీయ పదవులు లేవు ఆశించడం లేదు తాము సంపాదించిన మొత్తంలో కొంతభాగం ప్రజాసేవకు వెచ్చిస్తున్నారు. పలు ప్రాంతాలలో ఎవరైనా అనారోగ్యానికి గురైనా రోడ్డు ప్రమాదాలు సంభవించినా సుదీర్ఘ వ్యాధిగ్రస్తులకు తమకి తోచినంత సహాయం చేసి వారికోసం సొంత నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్సు ద్వారా ఆసిపత్రులకు పంపి పలువురి ప్రాణాలు కాపాడుతున్నారు. అలాగే వివాహం చేసుకోలేని యువతులకు ఆర్థిక సాయం అందించడం అంగవైకల్యం కలిగిన వారికి పేద నిరుద్యోగులకు ఎటువంటి ఆదరణ లేని మహిళలకు చిన్నపాటి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. త్రాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో సొంత నిధులతో వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేసి దాహార్తి తీర్చితూ తన తండ్రి ఋణం తీర్చుకోవడానికి జిన్నా పేరిట షరీఫ్, రఫీక్, ఆరిఫ్ లు తండ్రి పేరిట సేవా సంస్థ నెలకొల్పి విశేషం గా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఇది ఇలా ఉండగా నియోజకవర్గ, జిల్లా స్థాయిలో అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాల క్షతగాత్రులకు, అనారోగ్య భాదితులకు, వృద్ధులకు, అంగవికలాంగులకు నిరుపేదలు, అంగవికలాంగులకు స్వయం ఉపాధి కల్పిస్తూ జిన్నా సేవా సంస్థ, జిన్నా బ్రదర్స్ ఆపన్న హస్తం ఇస్తూ సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో రాయచోటి పట్టణానికి చెందిన పేద కుటుంబంలో ఇంటి యజమాని కూలి పని చేసుకుంటు జీవనం కొనసాగించే తరుణంలో కుమార్తె వివాహం నిశ్చయించడంతో ఆ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కుటుంబ సభ్యులు జిన్నా సేవా సంస్థకు తెలుపగా సంస్థ అధ్యక్షులు జిన్నా షరీఫ్ ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. జిన్నా బ్రదర్స్ చేస్తున్న సామాజిక సేవలపై పలువురు మేధావులు, ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారి సేవలు ఆదర్శమని కొనియాడుతున్నారు.

# సీఎంఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన యల్లటూరు శ్రీనివాస రాజు అందించిన

సూర్య - రాజంపేట అర్బన్



రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము(యల్లటూరు భవన్)లో స్థానిక టి.అగ్రహారం కు చెందిన కదిరి మారయ్య కు సీఎం సహాయ నిధి కింద మంజూరైన "లక్ష యాభై ఒకవేలా ఐదువందల తొంబై ఐదు రుపాయల" (1,51,595-00) చెక్కును రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్ ఛార్జి యల్లటూరు శ్రీనివాస రాజు లబ్దిదారుడికి అందించారు. ఆసరాగా అండగా నిలిచిన యల్లటూరు శ్రీనివాస రాజు ని ఎప్పటికీ మరవనని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఋణపడి ఉంటానని లబ్ధిదారుడు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రాజంపేట మండల జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, శివశంకర్ రాజు, కొండేటి రవి కుమార్, గాజుల కుళాయప్ప, పత్తి నారాయణ, రాష్ట్ర చేనేత నాయకులు రాటాల రామయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయాల కతీతంగా మండలాభివృద్ధికి కృషి చేయాలి

- ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలి
- రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సూర్య - లక్కిరెడ్డిపల్లె



అధికారులు, ప్రజా ప్రతినిధులు రాజకీయాల కతీతంగా సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం సర్వసభ్య సమావేశం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గతంలో ఎంతో వెనుకబడి ఉన్న లగ్గిరెడ్డిపల్లె మండలం నేడు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. మండలంలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో ఎంతోమంది పేదలకు ఉపాధి లభిస్తోందని ఇలాంటి పథకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాగా పనిచేసి పథకాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మండలంలో ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పించాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 4 వేల కోట్ల రూపాయలతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలంటే ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలన్నారు.మండలంలో పనిచేస్తున్న అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్నతమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.

# పది ఫలితాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ అందజేసిన మంత్రి




సూర్య - రాయచోటి

రాష్ట్ర రవాణా,క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి 2024-25 అకాడమిక్ ఇయర్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థినులకు క్యాష్ ప్రైస్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్నట్లైతే వారికి మరిన్ని ప్రోత్సాహక బహుమతులు ఇస్తానన్నారు. వీరబల్లి మండలం, పెద్దవీడు గ్రామం, జడ్పీ హైస్కూల్లో చదువుతున్న మేఘన పదవ తరగతిలో 595 మార్కులు, మదనపల్లె మండల పరిధిలోని నేరుగట్టుపల్లె జడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి.ధనుశ్రీ 591 మార్కులు సాధించడంతో వీరిరువురి మంత్రి క్యాష్ ప్రైస్ అందజేశారు.

# పలు వివాహా వేడుకలలో పాల్గొన్న ప్రసాద్ బాబు

సూర్య - రాయచోటి



స్థానిక ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్లో గురువారం జరిగిన రాయచోటి పట్టణం బస్టాండ్ రోడ్ వాస్తవ్యులు హకీమ్ బుక్ స్టాల్ యజమాని కత్వాల్ షేక్ అబ్దుల్ సలీం కుమార్తె నూర్ - ఏ - ఐన్, షేక్ మహమ్మద్ అలీ నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఫయాజ్ ఫంక్షన్ హాల్లో సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లె గ్రామం యర్రగుంట్ల వాస్తవ్యులు జనాబ్ షేక్ మస్తాన్ వలి హాకుమార్తె నూర్-ఏ-చష్మి, షేక్ మహమ్మద్ ల నిఖా వేడుకలో పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.



# విద్యుత్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



సూర్య - రాయచోటి

రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న సందర్భంగా ప్రజల దాహం తీర్చేందుకు విద్యుత్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. దాతలు ముందుకు వచ్చి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యల పరిష్కారార్థం వస్తుంటారని వారికి అందుబాటులో మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు.

**వినాయకుని గుడిలో ప్రత్యేక ప్రార్థనలు :** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఉన్న వినాయకుని 9వ వార్షికోత్సవం సందర్భంగా వినాయకుని గుడిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలోని మరమ్మతుల పనులను నాణ్యతతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- దొరవారిసత్రం మండలం, ఏకొల్లు గ్రామంలోని ప్రభుత్వము సాంఘిక సంక్షేమం, ఎస్సీ బాలికలు, తడ బిసి బాలుర వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్

సూర్య - తడ/దొరవారిసత్రం





విద్యార్థులకు చదువుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా చాలా అవసరము అని అందుకు తగ్గట్టుగా ఎస్సీ, బీసీ వసతి గృహంలోని అవసరమైన మరమ్మత్తులకు సంబంధించిన పనులను నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం దొరవారిసత్రం మండలం, ఏకొల్లు గ్రామంలో లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమం ఎస్సీ బాలికలు, తడ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాలను సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయితో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా చాలా అవసరము అని అందుకు తగ్గట్టుగా వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తుల సంబంధించిన పనులను తనిఖీ చేసి పనులను నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని వసతి రూంలో ఫ్యాన్లు, లైట్లు, కిటికీలకు దోమల మెష్ ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. మరుగుదొడ్ల మరమ్మతులు పనుల్లో భాగంగా, కులాయి, టాప్ కనెక్షన్ , టైల్స్ , లైట్లు రిపేరు పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని తెలిపారు. వంటగది, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉండాలని తెలిపారు. బిసి సంక్షేమ వసతి గృహంలోని నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల మరమ్మతులు పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. వసతి గృహాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను వినియోగించి ఇంకా అవసరమైన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. పిల్లలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వసతి గృహాల మరమ్మతుల కొరకు ఎపిఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులను నాణ్యతగా, ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకంతో పనులను చేపట్టరాదని హెచ్చరించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మరమ్మతులకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం, తడ తాసిల్దార్ లు శైలాకుమారి,శరత్ బాబు, దొరవారి సత్రం ఏ ఎస్ డబ్ల్యూ సుధారాణి, ఎ పి ఈ డబ్ల్యూ ఐ డి సి బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం పెంచండి : రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సూర్య - లక్కిరెడ్డిపల్లె



వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంతోమంది పేదలు వైద్యం పొందేందుకు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సీఎం బాబు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించాలన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని జరుపుకున్న మండల అధికారులు

సూర్య - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం లో 24, 2025న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని మండల ప్రజా పరిషత్ అధికారి మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో దేశ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. మనోహర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ నాయకులు మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ప్రతిఫలాలు నేరుగా అందాలి అనే ఆలోచనలతో పంచాయతీరాజ్ రూప కల్పనకు నాంది పలికారు అని చెప్పారు, అట్టడుగున ఉన్నటువంటి నిరుపేదలకు ఫలితాలు అందేటట్లు ఆలోచన విధానాన్ని క్రియా రూపంలో తీసుకువచ్చి పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని చెప్పారు, పై కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి మనోహర్ గౌడ్, టీఏ.శరత్ మరియు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యం

- నేడు సత్యవేడు దాస్ కాలేజీ లో మెగా జాబ్ మేళా
- మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు

సూర్య - పిచ్చాటూరు :



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే చంద్రన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం సాయంత్రం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు సత్యవేడు దాస్ కాలేజీ లో ప్రభుత్వం మెగా జాబ్ మేళా నిర్వహిస్తోందన్నారు. ఇందుకు సంబంధించి బుధవారం కలక్టరేట్ లో రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ తో కలిసి పోస్టర్ లను కూడా ఆవిష్కరించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వివిధ బహుళ జాతీయ కంపెనీలు హాజరయ్యే ఈ జాబ్ మేళాలో 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువత తన సర్టిఫికెట్లతో హాజరై ఉపాధి పొందవచ్చన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 800 నుండి 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నీ నియోజకవర్గాలలో మెగా జాబ్ మేళా ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన మొదటి సంతకం మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేష్ ను విడుదల చేసి, ఈ ఏడాది జూన్ నాటికి 16000 పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి మంత్రి నారా లోకేష్ అన్నీ విధాలుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారన్నారు. 5 ఏళ్ల తరువాత చంద్రన్న ప్రభుత్వం ప్రకటించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను మన సత్యవేడు నియోజకవర్గానికి పెంచాలని సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నయ్య ను కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, రవి రెడ్డి, సురేష్, ఆరుల్ ప్రకాశ్, రవి, వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొరవారి సత్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూర్య - దొరవారిసత్రం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చు ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ వైద్యాధికారులకు సూచించారు. గురువారం దొరవారి సత్రం మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఓపి, ప్రసూతి, రక్త పరీక్షల ల్యాబొరేటరీ, మందుల నిల్వలు పలు విభాగాలను సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయితో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రికి సంబంధించిన కొన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓపీలు, రక్త పరీక్షల ల్యాబొరేటరీ కి సంబంధించి ఎన్ని టెస్టులు చేస్తున్నారని డాక్టర్లను ఆరా తీశారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. చికిత్స నిమిత్తం రోగులకు ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో తగినంత గాలి వెలుతురు ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, దొరవారి సత్రం తాసిల్దార్ శైలాకుమారి, మెడికల్ ఆఫీసర్ చైతన్య డాక్టర్ చంద్రిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్దు రమేష్ యాదవ్ పార్థివ దేహానికి నివాళి

## పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

సూర్య - శ్రీకాళహస్తి టౌన్

పెంకులపాడు గ్రామంలో మధు రమేష్ యాదవ్ అనారోగ్యముతో మృతి చెందారు వారి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్,హౌమాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, పగడాల రాజు తదితరులు పాల్గొన్నారు...



# వేలూరు, కుప్పం కండ్రిగ అంగన్వాడీలలో సరస్వతీ పూజ..



సూర్య - పిచ్చాటూరు :

మండలంలోని వేలూరు, కుప్పం కండ్రిగ అంగన్వాడీ కేంద్రాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ టి. మారియమ్మ ఆధ్వర్యంలో 50 సంవత్సరాల చిన్నారులతో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి పండుగ వాతావరణంలో వేడుక జరిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కుప్ప రాజు, ఉపాధ్యాయులు సుందరం, గురుప్రకాష్, అంగన్వాడీ కార్యకర్తలు మునిరత్నమ్మ, సంగీత, ఆయా ఆదిలక్ష్మి, తల్లిదండ్రులు పెన్దురై, షణ్ముగం, భూపాల్, పుష్పరాజ్ పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా డా. అన్బు రాజ్‌కు గౌరవం..

సూర్య - పిచ్చాటూరు :



జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా కుపం నియోజకవర్గం రామకుప్పం మండలంలో పని చేస్తున్న డా. అన్బు రాజ్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు. లేట్ మణి, హెచ్ఎమ్ కుమారుడైన అన్బు రాజ్ గారు, వైద్య వృత్తిలో అనేక అవార్డులు అందుకున్నారు. ముఖ్యంగా కరోనా కాలంలో పిచ్చాటూరు పరిసర గ్రామాల్లో తన సేవలతో అనేక మంది ప్రజల ప్రాణాలను రక్షించి విశేషమైన గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన ప్రతి రెండవ శనివారం మరియు ఆదివారం రోజుల్లో పిచ్చాటూరు లోని టీచర్స్ కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. కావున స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతుల రెవెన్యూ సమస్యల గురించి ఆరా తీసిన

## - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

సూర్య తడ



క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ తడ మండలంలోని తడకండ్రిగ మజరా బోడిలింగాలపాడు గ్రామాన్ని సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి తో కలిసి సందర్శించడం జరిగింది. సదరు గ్రామానికి చెందిన రెవెన్యూ సదస్సు గ్రీవెన్స్ లో అందచేసిన తడ మండలంలోని తడ కండ్రిగ గ్రామపంచాయతీకి చెందిన చిలమత్తూరు నటరాజన్, సుందరం అన్నదమ్ములు చెందిన 13 సెంట్లు పొలానికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం కోసం రెవెన్యూ సదస్సులలో అర్జీ ఇవ్వగా రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యకు పరిష్కారంగా ఆయన 13 సెంట్లు పొలానికి పట్టాదారు పాసు పుస్తకం అందించడం జరిగింది. రెవెన్యూ సదస్సులో వస్తున్న సమస్యల పరిష్కారం పొందగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్వయంగా వారిని కలిసి పాస్ పుస్తకం గురించి అడగగా అందించారని తెలిపారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ షెడ్, కూరగాయల మార్కెట్ కొరకు గవర్నమెంట్ ల్యాండ్ కావలేనని తడ కండ్రిగ సర్పంచ్ తుమ్మా జయప్రద తగు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా వాటి పరిష్కార దిశగా కృషి చేస్తాను అన్నారు అదేవిధంగా తడ పట్టణంలో గల బీసీ సంక్షేమ హాస్టల్ ను కలెక్టర్ పరిశీలించారు హాస్టల్ భవనాలను ఆధునీకరణ చేయాలని మౌలిక వసతులు కల్పించాలనిఅధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తడ మండల తాసిల్దార్ శరత్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్ మండలాధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలి

సూర్య - తిరుపతి కలెక్టరేట్:



సత్యవేడు నియోజకవర్గానికి కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నయ్యను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం ఎమ్మెల్యే తిరుపతిలోని సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమని, అధిక సంఖ్యలో ఎస్సీ లు ఉన్నారని వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్య సత్యవేడు కు తక్కువగా ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తన నియోజవర్గంలోని ఎస్సీ జనాభాకు అనుగుణంగా రుణాల సంఖ్యను పెంచి ఎస్సీ లను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్య సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

సూర్య

10 శుక్రవారం 25 ఏప్రిల్ 2025
విజయవాడ

## పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను
# అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

**సూర్యప్రతినిధి నిడదవోలు** : బుధవారం విడుదలైన పదో తరగతి 2025 ఫలితాల్లో నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలంలో రెండవ, మూడో స్థానం సాధించిన సత్యవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కత్తుల కుసుమ(560/600), కలవకుంట్ల సూర్యతేజ(558/600)లను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. మరింత బాగా చదివి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని మంత్రి దుర్గేష్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.





## టెర్రరిస్టులు సృష్టించిన
# నరమేధాన్ని నిరసన

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



**సూర్య ప్రతినిధి, నందిగామ** : నందిగామ గాంధీ సెంటర్లో ఉగ్రవాదులు, ఉగ్రముకలు అత్యంత ధరుణంగా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పహల్గం పర్యాటక కేంద్రంలో ఉన్నటువంటి పర్యాటకులను రెప్పపాటులో 26 మందిని బుల్లెట్ తూటాలకు బలే పోయిన వారి కుటుంబాలకు మద్దతుగా సంతాప సూచికగా నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని కోర్టు నుండి గాంధీ సెంటర్ గాంధీ బొమ్మ వరకు ఏర్పాటు చేయడమైనది, అనంతరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు మాట్లాడుతూ టెర్రరిస్టులు సృష్టించిన నరమేధాన్ని నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని, మృతి చెందిన మృతులకు వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని ఘనమైన నివాళిని, నందిగామ బార్ అసోసియేషన్ తెలియపరుస్తుందని ఇటువంటి ఉగ్రవాదులు భారతదేశ సమగ్రతను సమైక్యతను దెబ్బతీయాలని చూస్తే భారత ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ప్రతిష్టమైన రాజ్యాంగం వలన అది వారికి చేత కాదని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టమైన భద్రత తో వారిని కనుక్కొని త్వరలో చట్ట ప్రకారం శిక్షలు పడే విధంగా చేయాలని. మృతి చెందిన మృతుల కుటుంబాలకు తక్షణం కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరినారు. ఈ కొవ్వొత్తుల ప్రదర్శనలో బార్ జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ చావలి సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాస్తాల శ్రీ చరణ్, దారెల్లి అరుణ్ కుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ న్యాయవాదుల అధ్యక్షులు చెరుకుమల్లి రామారావు కార్యదర్శి కోబేరు శివరామ కృష్ణ, కొనకంచి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, షేక్ సైదా, కొమ్మినేని మౌళేశ్వరరావు, జిల్లేపల్లి చినబాబు, వేల్పుల ప్రభాకర్ రావు,బలుసు పాటి సురేష్, బొబ్బిలిపాటి భాస్కరరావు, ముళ్ళపాటి అశోక్, బెజవాడ గోపి. న్యాయవాదుల గుమ్మస్తాలైన వేల్పుల కోటేశ్వరరావు, దున్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దోకిశీల గ్రామంలో జీడిపిక్కల
# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**







**సూర్యప్రతినిధి, పార్వతీపురం** : పార్వతీపురం మండలం డోకిశీల గ్రామంలో గాంధీజీ వన్ ధన్ వికాస్ కేంద్రంలో గురువారం జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ఉపాధి పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ఇందుకోసం ప్రజలు కూడా ఒక అడుగు ముందుకేసి పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి చేయూతనివ్వాలన్నారు. ఇక్కడ ప్రారంభించిన జీడి పిక్కల కొనుగోలు కేంద్రానికి చుట్టుపక్కల మండలాలు వారు పండించిన ఉత్పత్తులను వచ్చి సహకరించాలన్నారు. మార్కెట్ యార్డులోనే ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఇప్పటికే ఐటీడీఏ పీఓ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్ళామన్నారు. గతంలో వంటటింటికే పరిమితమైన మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే అభివృద్ధి చెందేరు అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి, మహిళా సంఘాల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో పాటుపడుతున్నారన్నారు. ఆయన కృషితోనే మహిళలంతా పొదుపు చేస్తూ ప్రస్తుతం ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ధాన్యం పంట తర్వాత ఈ ప్రాంతంలో గిరిజనులు, రైతులు అధికంగా జీడిపిక్కలు పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఈ పంటను నాణ్యత గా పండిస్తే వ్యాపారులే మీ చెంతకు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. అలాకాకపోయినా ఈ కేంద్రానికి రైతులు, గిరిజనులు ఉత్పత్తులు తీసుకువచ్చినను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా తాను కృషి చేస్తామన్నారు. అనంతరం గిరిజనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి, అధికారులు, టిడిపి నాయకులు గొట్టపు వెంకట్ నాయుడు, బోను చంద్రమౌళి,నీలాపు చంటి, నీలాపు కొండలరావు, వడ్డి చంటి, శ్రీధరపు రాజు వెంపటాపు,సాంబమూర్తి బొమ్మి గౌర్నాయుడు, డుంబారు రవి,బలుసు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఈవీఎం,వీవీప్యాట్ గోదాముకు
# పటిష్ట భద్రత

**» జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**సూర్య ప్రతినిధి, విజయవాడ** : ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి ఉన్నారు.

## రెవెన్యూ అధికారుల సమావేశం
# ఫలవంతం కావాలి

**ఆర్వో సమావేశం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి**




**సూర్యప్రతినిధి, రాజమహేంద్రవరం** : నీటి తీరువా పన్నుల వసూళ్ల లో ఇరిగేషన్ కాలువ కింద ఒక పంట, రెండు పంటల సాగు విస్తీర్ణం అనుసరించి ఉండాలని, గతంలో నిర్ధారణ చేసిన విస్తీర్ణం అనుసరించి లక్ష్యాలు నిర్ధారించడం జరిగిందని, వాటికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.గురువారం ఉదయం క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారులు సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , డి ఆర్వో టి సీతారామ మూర్తి లతో కలిసి కలెక్టరు రెవెన్యూ అంశాలు , పీజీఆర్ఎస్ , రీ సర్వే లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మండల వారీగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వివరాలు ప్రచురించాలన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయిలో నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 2,80,000 ఎకరాల ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం ఉన్నట్లు వాటికి సంబంధించి రూ.2,84,51,378 మేర పన్నులు వసూలు చెయ్యాల్సి ఉందన్నారు. వాటిలో రూ . 2,00,11,361 (42.16%) మాత్రమే లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. రాజమండ్రి డివిజన్ 40.57 %, , కొవ్వూరు డివిజన్ 43.75% మేర లక్షలు సాధించినట్లు తెలిపారు. మార్గదర్శకాల మేరకు జనవరి నెలాఖరారు నాటికి లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం నిర్ధారణ హెచ్చు తగ్గులను రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు ఆధ్వర్యంలో నిర్ధారణ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సగటున పిజిఆర్ఎస్ కు వొస్తున్న తొలి అయిదు అంశాలలో భూముల కొలతల్లో వత్యాసాలు (తేడాలు) , ఎల్ పి ఎమ్ కు చెందిన విభజన కోసం అర్జీలు , దిద్దుబాట్లు , మ్యుటేషన్, సరిహద్దు కొలతలు కు చెందినవి రావడం జరుగుతోందని పేర్కొన్నారు. రీ ఓపెన్ అవుతున్న వాటిలో కొలతల్లో వత్యాసాలు (తేడాలు) , మ్యుటేషన్ , ఆర్ వో ఆర్ దిద్దుబాట్లు , పౌర సేవలు వొస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా నిర్వహిస్తున్న రివ్యూ రెవిన్యూ అధికారుల సమావేశం వచ్చామా వెళ్ళామా అనే రీతిలో కాకుండా ఫల వంతమైన దిశలో నిర్వహించాల్సింది ఉందన్నారు. గత సమావేశంలో తీసుకున్న సూచనలను సలహాలను తదుపరి సమావేశానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ ఏవో ఆలీ, , 19 మండలాల తాసిల్దార్లు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిమళ్లలో విద్యుత్ షాక్‌తో
# యువకుడు మృతి

- » ఆసుపత్రికి వెళ్లి స్వయంగా పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- » బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- » విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి



**సూర్య ప్రతినిధి నిడదవోలు** : జిల్లా నిడదవోలు నియోజకవర్గం తాడిమళ్ల శివారులో కొబ్బరికాయలు కోస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందిన కోలా ధనరాజు (22) ను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే గురువారం మధ్యాహ్నం దినచర్యలో భాగంగా కోలా ధనరాజు యధావిధిగా కొబ్బరితోటకు వెళ్లారు. కొబ్బరికాయలు తీస్తూ కొబ్బరి ఆకు త్రీఫేస్ వైర్ మీద పడటంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కోలా ధనరాజ్ మృతదేహాన్ని స్వయంగా పరిశీలించి పరామర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం చేతికి వచ్చిన కొడుకును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యుత్తు ప్రమాదాల్లో తరుచూ మానవులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనసును కలచివేస్తున్నాయన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న యువకులు గోదావరిలో మునుగుతూ, ఇలా కరెంట్ షాక్ తో మృతి చెందడం బాధా కరం అని ఆవేదన వ్యక్తం చేసారు.. మృతి చెందిన యువకుడికి జనసేన సభ్యత్వం ఉన్నట్లు తెలిసిందని, పార్టీ తరపున సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటా అన్నారు. కొబ్బరి కార్మికులు విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి విద్యుత్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ
# పార్వతీపురంలో శాంతి ర్యాలీ



**సూర్యప్రతినిధి, పార్వతీపురం** : జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా పార్వతీపురంలో ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆధ్వర్యంలో గురువారం రాత్రి బిజెపి, జనసేన కార్యకర్తలు కలిసి పార్వతీపురం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురం పాత బస్టాండ్ నుంచి అంబేడ్కర్ బొమ్మ వరకు వీరంతా ఉగ్రదాడిలో అసువులు బాసిన ప్రజల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తులతో భారీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ విజయచంద్ర మాట్లాడుతూ విహారానికి వెళ్లిన నూతన జంటపై పైసాచికంగా దాడి చేసి చంపడం హేయమైన చర్యన్నారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించేందుకు మన భారత దేశ ప్రధాని మోదీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి స్పందించి ఈ చర్యలకు పాల్పడిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించేందుకు భారత దేశ పారా మిలటరీలను రంగంలో దించి మన దేశ సత్తా చాటి చెప్పాలని ఆయన కోరారు. ఈ చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఖండిస్తూ బాధిత కుటుంబాలకు తగు పరిహారం అందజేసేందుకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయంలో ముందస్తు చర్యలు చేపట్టి భారత సైన్యం సత్తా చాటేటట్టు ప్రణాళికలు సిద్ధం చేయాలని పార్వతిపురం మన్యం జిల్లా తరపున తాను అభ్యర్థిస్తున్నామన్నారు.

# ప్రతిభకు సాటి ఏదీ రాదు

- » ఆణిముత్యాలను కన్న తల్లిదండ్రులు ధన్యులు
- » పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ధన్యవాదాలు
- » ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 5000 చొప్పున నగదు బహుమతి, సన్మానం చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**సూర్యప్రతినిధి, పార్వతీపురం** : ప్రతిభకు సాటి ఏదీ లేదని మన పార్వతీపురం విద్యార్థులు నిరూపించారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అభినందించారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ తన సొంత డబ్బులు 5000 చొప్పున ప్రోత్సాహంగా బహుమతితో పాటు దుస్సాలువాలతో సన్మానించారు. అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన ఆణిముత్యాలను కన్న తల్లిదండ్రులు ధన్యులు అన్నారు. రాష్ట్రంలో పార్వతిపురం మన్యం జిల్లాను విద్యారంగంలో వరుసగా మూడో సారి 10 ఫలితాలలో మొదటి స్థానానికి నిలబెట్టిన ఘనత విద్యాశాఖకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకే దక్కుతుందని అన్నారు. జాతి రత్నాలను కన్న తల్లిదండ్రులకు సదా వందనమని, సమిష్టి కృషితో ఇంతటి విజయానికి కారకులైన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. విద్యార్థుల విజయానికి పది పరీక్షలు తొలిమెట్టు అని అన్నారు. మీరంతా ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తి నిచ్చారన్నారు. ఈ ఫలితాలు ప్రారంభం మాత్రమేనని, ఇదే స్ఫూర్తితో మున్ముందు కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇష్టంతో చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా చదువుతూ భవిష్యత్తు మరింత విజయవంతంగా తీర్చిదిద్దుకునేందుకు విద్యార్థులు ముందంజలో ఉండాలని సూచించారు. ముఖ్యంగా మారుతున్న కాలంతో పాటు విద్యార్థుల ఆలోచన విధానం కూడా మారాలని, ఎప్పటికప్పుడు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఎంవి రమాజ్యోతి, విద్యాశాఖ, సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.